జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ఆదివారం | 01 | జూన్ | 2025 | పేజీలు: 17



## జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

# సేవలు అమోఘం

### ఎంపీ రఘు నందన్ రావు

**పోలీస్ శాఖకే వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి: ఐ జి. చంద్రశేఖర్ రెడ్డి**

**మెదక్ జిల్లాకు ఎస్పీ సేవలు మరువలేనివి: శాసన సభ్యులు రోహిత్ రావు**

**ఉత్తమ సేవలు అందించారు: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్, మే31(ప్రజాజ్యోతి):** శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా ఎస్పీ సేవలు అమోఘమని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ పదవీ విరమణ సమావేశం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి తెలంగాణ ఐ జి చంద్రశేఖర్ రెడ్డి జిల్లా న్యాయమూర్తి నీలిమ,ఎంపీ రఘు నందన్ రావు,స్థానిక శాసనసభ్యులు రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ ..మిగతా 2లో



## ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయానికి

# పెద్దపీట

### రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ





**ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేద వారికి అందాలి**

**కలెక్టర్లు వెళ్లి రైతులను కలుస్తున్నారు**

**ఇంచార్జి మంత్రి కొండా సురేఖ**

**ఎరువుల కొరత లేదు**

**95 శాతం ధాన్యం సేకరణ పూర్తి**

**ప్రజల జీవన విధానంలో మార్పు ప్రజా ప్రభుత్వం లక్ష్యం**

**భూ భారతి చట్టం పేదల చుట్టం**

**రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేదు**

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**ప్రతినిధి మెదక్ / సంగారెడ్డి (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, తదితర అంశాలపై , వైద్య, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీలు, అంజిరెడ్డి,ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ సంగారెడ్డి క్రాంతి వల్లూరు ,మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, తెలంగాణా ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫాహిం లతో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.మంత్రి కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహలకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు.మంత్రులు ఉమ్మడి జిల్లాలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ధాన్యం సేకరణ, వ్యవసాయ, ఇందిరమ్మ ఇండ్లు,భూ భారతి చట్టం పై జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్లు ఉమ్మడి జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలుపై మంత్రులకు ..మిగతా 2లో

## జిల్లాలో 2.5 లక్షల తెల్ల రేషన్ కార్డుదారులకు

# రేషన్ పంపిణీ

### ప్రతి నెల 5843 మెట్రిక్ టన్నుల బియ్యం 588 రేషన్ షాపుల ద్వారా అందిస్తున్నాం

**వర్షా కాలం ఇబ్బంది పడకుండా 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీకి సిద్ధం**

**జిల్లాలో 67 మెట్రిక్ టన్నుల ధాన్యం కొని రూ.104 కోట్లు రైతుల ఖాతాలలో జమ చేశాం: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, ప్రతినిధి మే 31(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో 588 రేషన్ షాపుల ద్వారా 2,51,097 తెల్ల రేషన్ కార్డుదారులకు అనగా 8,97,270 మందికి ప్రతి నెల 5,843 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం గత ఉగాది పండుగ పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయడం ..మిగతా 2లో

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను

# ఘనంగా నిర్వహించాలి

### జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జూన్02 ఉదయం 09.30కు పతాక ఆవిష్కరణ చేయాలి

**అన్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి**

**ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను ఏర్పాటు చేయాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్, మే31(ప్రజాజ్యోతి):** తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో ..మిగతా 17లో

## విత్తనపత్తి రైతులపై జరుగుతున్న

# దోపిడీని అరికట్టాలి

### గద్వాల జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన గొంగళ్ళ రంజిత్ కుమార్

**విత్తనపత్తి ప్యాకెట్‌పై రేట్లు పెంచి, ఫెయిల్ అయిన విత్తనాలను రీ శాంపిల్ పెట్టాలి..**

**నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మోకాళ్ళపై నిరసన చేపట్టిన రైతులు**

**గద్వాల, మే31(ప్రజా జ్యోతి):** ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ ,జిల్లాలో సీడ్ పత్తి రైతులపై జరుగుతున్న దోపిడీని అరికట్టాలని విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచి..మిగతా 17లో







## జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

# సేవలు అమోఘం

**మొదటి పేజీ తరువాయి...**

రాహుల్ రాజ్, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐ జి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థకు వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఎంతో అంకిత భావంతో, క్రమ శిక్షణ తో ఉద్యోగాన్ని నిర్వహించాడన్నారు. ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ ఎస్పీగా ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు అమోఘమైన సేవలు అందించాలని గుర్తు చేశారు.

బాధ్యత తో పోలీస్ ఉద్యోగాన్ని నిర్వర్తించారని తెలిపారు. స్థానిక శాసన సభ్యులు రోహిత్ రావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ గా సేవలు మరువలేనివి అన్నారు. జిల్లా ప్రజలు ఎప్పటికీ సేవలు మర్చిపోరని గుర్తు చేశారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఉత్తమ సేవలందించారని, చాలా కార్యక్రమాల్లో, కలెక్టర్ ,ఎస్పీ కలసి పనిచేసినట్టు తెలిపారు. జిల్లా జడ్జి నీలిమ మాట్లాడుతూ రిటైర్మెంట్ అనేది సర్వసాధారణమని, రిటర్మెంట్ తర్వాత ఉత్తమ ఆరోగ్యకరమైన జీవితం కొనసాగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 2.5 లక్షల తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ పంపిణీ



**మొదటి పేజీ తరువాయి...**

జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక వర్షపాతములు ఉన్నావని కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి కార్డుదారులు ఇబ్బంది పడకూడదని ఒక్కసారిగా (3) నెలల( జూన్, జూలై,ఆగస్టు) మాసమునకు కలిపి 16,518 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కార్డుదారులకు పంపిణీ చేయుటకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. మన వికారాబాద్ జిల్లా రేషన్ కార్డు దారులందరూ ఈ అవకాశమును ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లా నందు లక్ష మెట్రిక్ టన్నుల వరి ధాన్యమును కొనాలని సంకల్పించి 128 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ఇప్పటివరకు రైతుల నుంచి 67,250 మెట్రిక్ టన్నుల వరి ధాన్యమును సేకరించి 104 కోట్ల రూపాయలు రైతులకు ఖాతాలో నేరుగా జమ చేయడం జరిగిందని అన్నారు. ఇంకా సుమారుగా 20,000 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం, ఈ రోజు నాటికి సుమారు 37000 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందని ఈ రబీ సీజన్ లో నేటికీ గత సంవత్సరం కన్నా సుమారు రెండింతలు ధాన్యం జిల్లాలో కొనుగోలు చేయడం జరిగింది. ఇప్పటివరకు 24.70 లక్షల గోన సంచులను, సరిపడా టార్పాలిన్స్ కవర్లను వగైరాలను అన్ని వరి ధాన్యము కేంద్రాలలో ఉంచడం జరిగిందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు సజావుగా జరిగే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, వరి కొనుగోలు కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ప్రభుత్వం చివరి వరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు.

## ప్రజా ప్రభుత్వంలో

# వ్యవసాయానికి పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి...**

వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి అటవీ, పర్యావరణ,పర్యాటక దేవాదాయ ,ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రజా సంక్షేమ పథకాలు అందాలన్నారు.

తెలంగాణా రాష్ట్రం దేశంలోనే ధాన్యం పండించడంలో మొదటిస్థానంలో ఉందన్నారు. రికార్డ్ స్థాయిలో ధాన్యం పండిస్తున్నామన్నారు. ధాన్యం పండించడమే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులందరూ సంతోషంగా ఉన్నారన్నారు. సన్నాలకు బోనస్ తో రైతులు పంటలు పండించడానికి మరింత ముందుకు వస్తున్నారు అన్నారు. కలెక్టర్ లే వెళ్లి నేరుగా రైతులను కలుస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల 5 లక్షలు రూపాయలు చెల్లిస్తున్నామని, నియోజకవర్గానికి 3,500 ఇండ్లు అదనంగా 20% శాతం ఇండ్లు ఉందని కూడా అందిస్తున్నామని తెలిపారు.

ప్రజా ప్రభుత్వం లో వ్యవసాయనికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ధరణితో లో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు. రైతులకు ఎలాంటి ఎరువుల, విత్తనాల కొరత లేదని పూర్తి స్థాయి లో స్టాక్ లు అందుబాటులో ఉన్నాయన్నారు.

ఉమ్మడి జిల్లాలో 95 శాతం ధాన్యం సేకరణ పూర్తి అయిందన్నారు.

అకాల వర్షం తో తడిసిన ధాన్యాన్ని కూడా కొంటాం అని రైతు కళ్ళం లో ఉన్న చివరి గింజ వరకూ సేకరిస్తాం అన్నారు. సమాజంలో ప్రజల జీవన విధానంలో మార్పు ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతుం దన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అరులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయాలని,ప్రజా ప్రభుత్వం లో నూతన భూ భారతి చట్టం తీసుకొని రావడంతో రైతులు ,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

భూ భారతి చట్టం తో రైతులు కార్యాలయ చుట్టూ ,కోర్టు ల చుట్టూ తిరిగే అవకాశం లేదన్నారు.

గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ వేసి చెత్త నీటి నిల్వ లేకుండా చూడాలన్నారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా కరెంటు సమస్య రాకుండా చూడాలని అధికారం ఆదేశించారు.

నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఇసుక కొరత లేకుండ చుడలని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం లో ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.

ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం పై ప్రజలకు అవగాహనకల్పించాలని,ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ధాన్యం కొనుగోలు పూర్తిగా కొనుగోలు చేయాలని, పాఠశాలకు పున: ప్రారంభం లో పాఠశాలలు పరిశు భ్రం చేయాలని సరిపడా సిబ్బంది ఉన్నారా లేదా అని





అధికారులు దృష్టి సారించాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ధాన్యం సేకరణ పై ఏప్రిల్ మాసం నుండి ప్రత్యేక కార్యాచరణను రెవెన్యూ సిబ్బందితో అమలు చేస్తున్న మన్నారు. సంగారెడ్డి జిల్లాలో 218 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్ర ఏర్పాటు చేశామని ఈ 218 ధాన్యం సేకరణ కేంద్రాల్లో ఇప్పటికే 127 కేంద్రాల్లో దాన్యం సేకరణ పూర్తయిన తెలిపారు.

ఇప్పటివరకు 250 కోట్ల రూపాయలు రైతులు అకౌంట్లో జమ చేశామన్నారు. అనుకోకుండా వచ్చిన వర్షానికి కొంత ధాన్యం తడిసిందని తడిసిన ధాన్యాన్ని కూడా మిల్లర్లు మాట్లాడి



పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో చాకచక్యంగా ఉంటూ నిర్మాణాలను పరిశీలిస్తున్న మన్నారు. నిర్మాణాలు ఎలాంటి సమస్యలు ఎత్తకుండా జాగ్రత్తగా తీసుకుంటున్నామని చెప్పారు.

ప్రభుత్వ ప్రతిష్టాత్మక చట్టం భూభారతి కొండాపూర్ మండలంలో పూర్తిస్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించామని ఇప్పటివరకు 1718 దరఖాస్తులు వచ్చాయని వాటిని త్వరిత గతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. విత్తనాలు ఎరువులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవచ్చు అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉన్నామని విద్యాశాఖ అధికారులతో ప్రత్యేక కార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఈ రబీ సీజన్లో 2.90.414 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటి వరకు కొనుగోలు చేసినట్లు గతంలో కంటే ఈ సీజన్లో సుమారు 29,000 వేల మెట్రిక్ టన్నుల అదనంగా ధాన్యం కొనుగోలు. చేసామన్నారు. 555.79 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేగంగా చెల్లింపులు చేశామని 69,800 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని,236 కేంద్రాలు కొనుగోలు పూర్తిచేసుకుని ముగించడం జరిగింది సన్న వడ్లకు బోనస్ మంజూరు చేశామన్నారు.

జిల్లాలో నకిలీ విత్తనాలు అరికట్టేందుకు అగ్రికల్చర్, పోలీస్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా విత్తన షాపులను తనిఖీ చేయడం జరిగిందన్నారు నకిలీ విత్తనాల నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు.

జిల్లాలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతులకు సరిపడే అందుబాటులో పెట్టుకొని రైతు వేదికల వద్దకు రైతులను పిలిపించి టోకెన్ నెంబర్లు ద్వారా అంద చేసేలా చర్యలు తీసుకుంటూ రమ్మన్నారుమెదక్ జిల్లాలో వర్షాకాలం ప్రణాళిక పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు.

సీజనల్ వ్యాధుల విషయంలో వైద్య ఆరోగ్యశాఖ, ద్వారా కార్యచరణ ద్వారా ముందుకు పోతున్నామన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ రబీ సీజన్ లో జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా,419 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 03 లక్షల 47 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. 700 కోట్లు రైతులకు చెల్లించినట్లు తెలిపారు ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను సందర్శించి వాటి నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు సిద్దిపేట జిల్లాకు మంజూరైన వాటికి ప్రొసీడింగ్స్ అందిస్తున్నట్లు తెలిపారు.

పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో ఎంపికైన మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫాహిం, ఉమ్మడి జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు ,ఆర్డీవోలు, పాల్గొన్నారు.



# సాయి బృందావన క్షేత్రం

## 15వ వార్షికోత్సవ పూజాలో పాల్గొన్న భేరి రామచందర్ యాదవ్

**నేతాజీనగర్ మే 31(ప్రజా జ్యోతి):** నేతాజీ నగర్ కాలనీలో ఆలయ ప్రధాన అర్చకులు జోషి రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో సాయి బృందావనం క్షేత్రం 15వ వార్షికోత్సవ పండుగ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం.గుల్మోర్ పార్క్ నేతాజీ నగర్ లో సాయిబాబా మందిరం నిర్మాణం చేసి 15 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భం పురస్కరించుకొని వార్షికోత్సవ వేడుకలు పండుగ వాతావరణం లో ఘనంగా జరుపుకోవడం జరిగింది పూజ, హోమం, అర్చనలు, భజన కార్యక్రమాలు మరియు భక్తులందరూ పాల్గొని అర్చనలు చేయిస్తూ సంతోషంగా కాలనీవాసులు దేవాలయంలో సాయిబాబాను దర్శించుకున్నారు. నేతాజీ నగర్ గుల్ మోహర్ పార్క్ డాక్టర్స్ కాలనీ చుట్టుపక్కల కాలనీ వాళ్లు పాల్గొని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి తృప్తిగా భోజనం చేయడం జరిగింది ముఖ్యంగా నిర్వాహకులు సుమారు 500 మందికి భోజనాలు ఏర్పాటు చేయడం గొప్ప విశేషం. ఇంత గొప్పగా ఘనంగా గత 15 సంవత్సరాలలో ఎప్పుడు జరగలేదని భక్తులందరూ నిర్వాహకులను కొనియాడారు. పూజ తర్వాత భోజనాలకు ఆహ్వానించారు. భక్తులందరూ శ్రద్ధగా భక్తితో హృదయపూర్వకంగా పాల్గొనడం సంతోషంగా ఉందని పూజారి పేర్కొనడం ఆనందదాయకం కాలనీవాసులతోపాటు శేరిలింగంపల్లి వాసులు మరియు నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ జె.ఎ.సి. చైర్మన్ పాల్గొని పూజలు చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేయడం జరిగింది ముఖ్యఅతిథిగా వచ్చిన బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికంగా సాయిబాబా గుడిని ప్రతిరోజు లేదా ప్రతి గురువారం మీకు వీలున్నట్లు సందర్శించుకుని సాయిబాబాని తమ తమ సమస్యలు విన్నవించుకోవాల్సిందిగా మరియు ప్రశాంతత అనేది దేవాలయము గుడిలోనే ఉంది సమస్యలు కూడా తీరిపోతాయి కష్టసుఖాలు జీవితంలో భాగమే. భక్తు లందరూ వార్షికోత్సవం పూజ వేడుక కు విచ్చేసి సహకరించి, పాల్గొని సఫలం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాం కాలనీవాసులే కాకుండా చుట్టుపక్కల శేరిలింగంపల్లి వాసులు కూడా రావడం ఆనందాన్నిచ్చిందని రామచందర్ యాదవ్ పేర్కొన్నారు పూజారి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ గొప్పగా పూజా కార్యక్రమాలు హోమం కార్యక్రమాలు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా చేసినందుకు పూజారి తో పాటు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ ప్రతి సంవత్సరం ఇలాగే ఉత్సాహంగా వార్షికోత్సవం జరుపుకుందామని అందరికీ అభివందనాలు తెలియజేసుకుంటూ భగవంతుని ప్రార్థించారు పూజా కార్యక్రమంలో మేస్త్రి వెంకటేశ్వర్లు కుటుంబం, నరసింహ మేస్త్రి కుటుంబం, సాయి భక్త బృందం ఆగమయ్య గౌడ్ యాకయ్య గౌడ్ కుటుంబ సభ్యులు, కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, యోగా గురువు గారెల వెంకటేష్ ముదిరాజు కుటుంబ సభ్యులు, నాగేష్ నాయక్, ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ బోటిక్ యజమాని కుషన్ రెడ్డి కుటుంబ సభ్యులు, నారాయణ, సాయి భక్తురాలు లలిత, మరియు సాయి సేవా భక్తురాలు పెద్ద ఎత్తున పాల్గొని మందిరంలోసా యి బాబా ను దర్శించుకున్నారు



# సైబరాబాద్ పోలీసులు పదవీ విరమణ చేసిన అధికారులను సత్కరించారు

### పదవీ విరమణ చేసిన ఆరుగురు పోలీసు సిబ్బంది







**శేరిలింగంపల్లి,మే 31 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, సిపి ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, తో కలిసి సైబరాబాద్ సీపీ కార్యాలయంలో ఆరుగురు పదవీ విరమణ చేసిన పోలీసు అధికారులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో సి పి అధికారులకు వారి పెన్షన్ పత్రాలను అందజేశారు మరియు వారి కుటుంబాలు, బంధువులు మరియు స్నేహితులతో నాణ్యమైన సమయాన్ని గడపాలని వారిని ప్రోత్సహించారు. శాఖకు వారు చేసిన అంకితభావ సేవను ఆయన ప్రశంసించారు. శాంతిభద్రతలను కాపాడటంలో వారు పోషించిన కీలక పాత్రను ఆయన హైలైట్ చేశారు.పదవీ విరమణ చేసిన అధికారులు తమ అపారమైన అనుభవాన్ని, జ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా అర్థవంతమైన మార్గాల్లో సమాజానికి తోడ్పడటం కొనసాగించాలని కమిషనర్ కోరారు. పదవీ విరమణ తర్వాత ఆరోగ్యకరమైన మరియు సంతృప్తికరమైన జీవితం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు, వ్యక్తిగత శ్రేయస్సు, అభిరుచులు సమాజ నిశ్చితార్థంపై దృష్టి పెట్టాలని వారికి సలహా ఇచ్చారు.సమావేశంలో, కింది అధికారులు సి ఎ ఆర్ హెడ్క్వార్టర్స్ డిసిపి సంజీవ్, అడ్మిన్ ఏ డి సి పి రవిచందన్ రెడ్డి, సిఏఓ హెడ్క్వార్టర్స్ ఏ డి సి పి షమీర్, సి ఏ ఓ అకౌంట్స్ వెంకట్ రెడ్డి, అడ్మిన్ ఏ ఓ రషీదా బేగం, ఇతర పోలీసు సిబ్బంది మరియు రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ ఫీజుల దోపిడిని అరికట్టాలి

### ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

### పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య అందించాలి

### ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు




**చేవెళ్ల మే 31(ప్రజా జ్యోతి):** కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలలో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ చేవెళ్ల ముఖ్య కార్యకర్త సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ... చేవెళ్లలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేట్ పాఠశాలలో అక్రమంగా ఫీజులు దోపిడి చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ పాఠశాలలను నిషేధిస్తామని గొప్పలు చెప్పడమే తప్ప చేసింది ఏమీ లేదన్నారు. చేవెళ్లలో పుట్టగొడుగుల్లా అనుమతి లేకుండా సీబీఎస్సీ, కర్భ్యాలం, ఈ టెక్నో ఒలంపియాడ్ పేర్లతో పాఠశాలలు ఏర్పాటు చేస్తున్న గ్రామాలలో అడ్మిషన్లు చేపడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు మండల విద్యాశాఖ అధికారులు తమకేం పట్టనట్టు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అంతేకాకుండా ప్రైవేట్ పాఠశాలలను పుస్తకాలు షూలు బెల్ట్ లు మా పాఠశాలల్లోని కొనాలని తల్లిదండ్రులను ఇబ్బందులు గురి చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ విద్యాసంస్థలను 25 శాతం ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల దోపిడిని అరికట్టకుంటే ఫీజుల నియంత్ర చట్టం అమలు చేయకుంటే ప్రాణుల రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# గోల్కొండ ఎల్లమ్మ బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా కట్ట శ్రీనివాస్



**శేర్యలింగంపల్లి,మే 31 (ప్రజాజ్యోతి) :** జగదాంబికా గోల్కొండ ఎల్లమ్మ బోనాల ఉత్సవ కమిటీ 2025-26 సంవత్సరంకుగాను గంగపుత్ర సంఘం సబ్జిమండి అధ్యక్షులు దొర్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 51 సంవత్సరం శ్రీశ్రీశ్రీ జగదాంబికా గోల్కొండ ఎల్లమ్మ బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా కట్ట శ్రీనివాస్ తండ్రి కీ.శే. కట్ట నర్సింహ్మని ఎన్నుకున్నారు. ఈ మేరకు గంగపుత్ర సంఘం అధ్యక్షులు, వారి కార్యవర్గ సభ్యులు ఈ ఎన్నికలో పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి అండగా బాల్యమిత్రులు



**చేవెళ్ల మే 31(ప్రజా జ్యోతి):** స్నేహితుని కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో 1996 నుండి 2001 వరకు కలిసి చదువుకున్నారు. ఇటీవలే తోటి స్నేహితుడు కే మారుతి అనారోగ్య సమస్యలతో చనిపోయిన విషయం తెలుసుకున్న మిత్రులు చందాలు వేసుకొని శనివారం కూకట్పల్లిలోని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులకు 40 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.

# కుత్బుల్లాపూర్‌లో నీటి సమస్యలపై బీజేపీ ఆందోళన

### ఎంపీ ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో

### హెచ్ఎండబ్ల్యూఎస్ కార్యాలయం ఎదుట ధర్నా




**కుత్బుల్లాపూర్ మే 31(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వివిధ బస్తీలలో కాలనీలలో నీటి సమస్య మరియు మురుగునీటి సమస్యపై భారతీయ జనతా పార్టీ ఎంపీ ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్ బి ఆఫీస్ ముందు ధర్నా లో ఎంపీ ఈటెల రాజేందర్ గ్రేటర్ హైదరాబాద్ భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్స్

# ప్రజా సమస్యలపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాదయాత్ర

**శేరిలింగంపల్లి, మే 31 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గుడా లో స్థానిక ప్రజా సమస్యలపై ఈరోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కాలనీ వీదుల్లో పర్యటించి అక్కడి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు తమ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లను పూర్తి చేయాలని కార్పొరేటర్ ని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్పందిస్తూ జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ అధికారులకు సీసి రోడ్లు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తమ బస్తీల అభివృద్ధికి ఎల్లవేళలా నిధులు అందుబాటులో ఉంచి సహకరిస్తున్న కార్పొరేటర్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రషీద్, గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, సీనియర్ నాయకులు మీన్ లాల్ సింగ్, రంజిత్ సింగ్, కైలాష్ సింగ్, అనంత్ రెడ్డి, నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి, కవిత బై, సంతోష్, శేఖర్, సుమన్, వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి, కాలనీ వాసులు స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుమీద రోడ్డు వేయాలనుకోవడం అవివేకం, అశాస్త్రియం

సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.



**కుత్బుల్లాపూర్ మే 31(ప్రజా జ్యోతి)**మక్దుమ్ నగర్ నుండి సీసల బస్తి వెళ్లే దారి నూతనంగా సిసి రోడ్డు వేయడానికి కాంట్రాక్టర్ వారం రోజుల క్రితం రోడ్డును జెసిబి తో తోవి వదిలేయడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని తెలుసుకొని నేడు సిపిఐ బృందం ఆ ప్రాంతాన్ని పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు సిపిఐ నాయకత్వంతో మాట్లాడుతూ వారం రోజుల కింద తవ్వి అలాగే వదిలేశారని, తవ్వినప్పుడు డ్రైనేజ్ మూతలు పగలడం వల్ల డ్రైనేజ్ పొంగిపొర్లుతుందని ఈ విషయం తెలిసినప్పటికీ అటు కాంట్రాక్టర్ ఇటు అధికారులు కనీస చర్యలు తీసుకోలేదని, అలాగే రోడ్డుపైనే మరో రోడ్డు వేయడం అధికారుల అలసత్వానికి నిదర్శనం అని అన్నారు. ఇదే విషయాన్ని ఏ ఈ తిరుపతి సిపిఐ కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడగా మాకు డిపిఆర్ అలాగే ఉన్నది మేము అలాగే వేస్తామని చెప్పడం ఒక అధికారి నిర్లక్ష్యం తెలియజేస్తుందని, ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడం తగదని కేవలం కాసుల కక్కుర్తి పడకుండా ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శిలు హరినాథ్ రావు, రాములు, కార్యవర్గ సభ్యులు వి శ్రీనివాస్, సదానంద్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, స్థానికులు వంశీ, విష్ణు, రామ్ రెడ్డి, సిపిఐ నాయకులు సాయిలు, ఇమామ్, రవి, సామెల్, ప్రభాకర్ మరియు బస్తీవాసులు పాల్గొన్నారు.

## అవధూత రాజమాత అహిల్య భాయ్ హెూల్కర్

# 300వ జయంతి ఉత్సవం



**కల్హే ర్. 31.మే ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలో ని నియోజకవర్గ నారాయణఖేడ్ కేంద్రంలోని హాట్కార్ కులస్తులు ఏర్పాటు చేసిన మాత అహిల్య భాయ్ హెూల్కర్ 300వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హాట్కార్ సంఘం అధ్యక్షుడుపండరి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతూ రాజ్యపాలనకు సంబంధించిన విషయాలలో. అఖండ భారతదేశంలో ప్రసిద్ది పొందిన దేవాలయం దర్శించినా అక్కడ రాజమాత దేవీ అహల్యాబాయి జీర్ణోద్ధరణ చేయించారనో, రహదారి బాగుచేయించారనో, సత్రాలు కట్టించారనో ఉంటుంది. దేశం నలుమూలలా ఈ మహత్కార్యాలు జరిగాయి. కాశీ విశ్వేశ్వర ఆలయం, కేదారనాథ్, గయ, ప్రయాగ, శ్రీశైలం, రామేశ్వరం, పూరి జగన్నాథ ఆలయం, బద్రీనాథ్, బేలూరు, నాసిక్ ఇలా చెప్పుకుంటూ పోతే ఆ దైవమూర్తి చేసిన ధర్మ కార్యాలు లెక్కలేనన్ని. ఇప్పటికి దాదాపు 157పుణ్య తీర్థాలలో, ప్రసిద్ధ క్షేత్రాలలో దేవీ అహల్యాబాయి ఆధ్వర్యంలో నిర్మితమైన దేవాలయాలు, సత్రాలు, ఘాట్ లు ధార్మిక కేంద్రాలు, చారిత్రక కట్టడాలను చరిత్రకారులు గుర్తించారు. ఇంకా పరిశోధన జరుగుతూ ఉంది. కేవలం 70ఏళ్ళ జీవితంలో ఒక వ్యక్తి ఇన్ని సాధించటం చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది . అందుకే ఆ స్త్రీ మూర్తిని దైవంగా కొలవటం జరుగుతోంది. రాజమాత అహల్యాబాయి చాలా నిరాడంబర జీవితాన్ని గడిపింది. సుఖోజి రావు హెూల్కర్ ను సేనానిగా నియమించి తాను పూర్తిగా ధార్మిక జీవితాన్ని గడుపుతూ ప్రజల బాగోగులు చూసేది. ప్రస్తుతం మనం చూస్తున్న ఇండోర్ ఒక నగరంగా అభివృద్ధిచెందటానికి ముఖ్యకారణం ఆమెనే. తన రాజ్య రాజధానిని పురాణ కాలం నుంచి ప్రసిద్ధి గాంచిన మాహిష్మతీనగరం అనే పేరుగల మహేశ్వరం ప్రాంతానికి మార్చి ఆ ప్రాంతం ఆర్థికంగా, సాంస్కృతిక పరంగా, ధార్మికంగా , పారిశ్రామికంగా అభివృద్ధి చేసింది. మహేశ్వరం చీరలకు ఎంతో ప్రసిద్ధి. భిల్లులు, గోండులు వంటి సంచార జాతులకు స్థిరమైన నివాసం ఏర్పాటుచేయడమేకాక వారికి కొన్ని హక్కులను కూడా ఇచ్చారు .

కార్యక్రమంలో. పండరి నాయక్. సిందూల్ దశరథ్. మాణిక్యం. రాజా గౌడ్ హాట్కార్ సమాజ్ నాయకులు బిఆరెస్ సిర్గాపూర్ మండల అధ్యక్షులు సంజీవ్ పాటిల్, సంఘం ప్రధాన కార్యదర్శి అనిల్ పాటిల్, మనోహర్ పాటిల్. మరియు సమాజ్ నాయకులు పాల్గొన్నారు.

# అర్హు అందరికీ ఇళ్లు వస్తాయి

### ఎవరూ ఆందోళన చెందవద్దు

### చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పామెన భీంభరత్



**మొయినాబాద్: మే 31( ప్రజా జ్యోతి )**నిజమైన అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పామెన భీంభరత్, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్ లు హామీ ఇచ్చారు. ఇందులో బాగంగా శనివారం మండలంలోని కనకమామిడి గ్రామంలో లబ్దిదారులకు మంజూరు పత్రాలతో పాటు ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపుకోసం పనిచేసిన వారికి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించడం జరుగుతుందని లబ్దిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అధ్వర్యంలో ప్రజాపాలన అద్భుతంగా కొనసాగుతుందని అందరూ ప్రభుత్వ అధికారులకు సహకరించాలని కోరారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లి వచ్చే స్థానిక సంస్థల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకై పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పార్టీ సీనియర్ నాయకులు బొక్క బాల కృష్ణారెడ్డి, మర్రి రవీందర్రెడ్డి, సొసైటీ బ్యాంకు డైరెక్టర్ రాఘవేందర్రెడ్డి, అల్లూరి మహేష్ యాదవ్, వంశి రెడ్డి, సందీప్ రెడ్డి , ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దిన ఉత్సవ నిర్వహణ

### పొగాకు వినియోగం. దుష్ఫలితాలపై అవగాహన సిబ్బందితో ప్రతిజ్ఞ. డాక్టర్ అనిల్ రెడ్డి



**కల్హేర్. 31.మే. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ లో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని దుష్ఫలితాల గురించి స్థానిక వైద్యులు మాట్లాడుతూ పొగాకు వాడడం పీల్చడం తమ ఊపిరితిత్తులను తమ చేతుల ద్వారానే పాడు చేసుకోవడం జరుగుతుందని. బీడీ సిగరెట్ పొగాకు నమ్లడం గుటుక. వంటి పొగాకు పదార్థాలను సేవించడం వలన దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు టీబీ వంటివి సోకుతాయని కావున మనమందరము ప్రతిజ్ఞ చేసి పొగాకు సేవించడం పీల్చడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం చేయనని ప్రతిజ్ఞ చేస్తున్నాం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జెబా.

కల్హేర్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక వైద్యాధికారి డా. అనిల్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా. జేబా ఆధ్వర్యంలో సిబ్బంది కలిసి పొగాకు ఉత్పత్తులపై ప్ల కార్డులు పట్టుకొని వ్యతిరేక నినాదాలు చేశారు. నేను, నా కుటుంబ సభ్యులు, స్నేహితులకు ఎలాంటి పొగాకు ఉత్పత్తులను వినియోగించొద్దని సూచిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో రానున్నది

# బీఆర్ఎస్ ప్రభుత్వమే



### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, మే 31 (ప్రజా జ్యోతి) :**తెలంగాణ రాష్ట్రంలో రానున్నది కేసీఆర్ ప్రభుత్వమేనని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా రాబోవు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలకు సంబంధించి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి ప్రతి ఒక్కరికి వివరించాలని, ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని సంక్షేమము అభివృద్ధి పక్కనపెట్టి ప్రజల్ని హింసించి డబ్బులు వసూలు చేసుకోవడమే కాంగ్రెస్ పార్టీ పనిగా తయారైందని వివరించారు. ప్రతి కార్యకర్త కు పార్టీ అండగా ఉంటుందని ప్రజలు మళ్లీ కేసీఆర్ ను కోరుకుంటున్నారని తిరిగి కచ్చితంగా కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగి ఎత్తిపోయారని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరించే దిశగా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశం

## ఆపదలోనున్న కుటుంబాలను ఆదుకుంట

### మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్

### మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**యాచారం, మే 31 (ప్రజాజ్యోతి):**

ఆపదలోనన్న కుటుంబాలను ఆదుకోవడంలో తానెప్పుడూ ముందుంటానని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు శ్రీనివాస్ అన్నారు. మాల్ గ్రామపంచాయతీలో జంగిలి సాయిలు, కిషన్ పల్లిలో జాపాల రామచంద్రయ్య ఇటీవల మృతి చెందారు. మృతి చెందిన రెండు కుటుంబాలను శనివారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుల కుటుంబాలకు ఆదరణగా ఉండేలా ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలను మానవత దృక్పథంతో ఎలాగైనా ఆదుకోవాలన్న ఉద్దేశంతో ఆర్థిక సాయం అందజేశామని పేర్కొన్నారు. భవిష్యత్తులో బాధిత కుటుంబాలకు మరింత అండగా ఉంటామని శ్రీనివాస్ చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజాజహంగీర్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు తరలివెళ్లిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు







**శేరిలింగంపల్లి, మే 31 (ప్రజాజ్యోతి):** హైదరాబాదులోని జలవిహార్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) 25 వసంతాల సంబురాల కార్యక్రమానికి శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. చందానగర్ పీజేఆర్ స్టేడియంలో పోస్టర్ ను విడుదల చేసి అనంతరం వాహనాల్లో బయలుదేరారు.

ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్ మాట్లాడుతూ 2001లో ఏర్పడ్డ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. తెలంగాణ కోసం కొట్లాడి రక్తం చిందించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పలువురు జర్నలిస్టులు ఆత్మ బలిదానాలు చేశారని పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ దమనకాండపై తమ కళాలతో ఎండగట్టారని తెలిపారు. జర్నలిస్టులపై ఉక్కుపాదం మోపిన పాలకులపై తిరుగుబాటు చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25 వసంతాల సంబురాలు జరుపుకోవడం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమం నుంచి నేటి వరకు తెలంగాణ కోసం పోరాడుతున్న టీజేఎఫ్ ప్రస్థానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సలహాదారు పులి అమృత్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు కె.శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, టెంజు సలహాదారు జి.రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, టెంజు శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శి కె.కిషోర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టు నాయకులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు

### శాస్త్రవేత్తలు రామకృష్ణబాబు, రాజేశ్వర్ నాయక్

### వ్యవసాయ పద్ధతులు ఎరువుల వాడకంపై అవగాహన



**యాచారం, మే 31 (ప్రజాజ్యోతి):**రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి పంటల్లో అధిక దిగుబడులు పొందాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు. రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద యాచారం, మొగుల్లవంపు రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పాటు ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. పాల్గొన్న శాస్త్రవేత్తలు రామకృష్ణబాబు, రాజేశ్వర్ నాయక్ మాట్లాడారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి అధిక మొత్తంలో సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. సేంద్రియ ఎరువులు నేల ఆరోగ్యాన్ని పరిరక్షించి పంటలకు అవసరమైన పోషకాలను అందించనున్నట్లు పేర్కొన్నారు. నీటి పారుదలలో మైక్రో ఇరిగేషన్ సిస్టమ్స్, డ్రిప్ స్ప్రింక్లర్లు వాడడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవాలన్నారు. సేంద్రియ సుస్థిర వ్యవసాయ పద్ధతులను ఉపయోగించడంవల్ల రైతులకు మరింత లాభ సాటిగా ఉంటుందన్నారు. అనంతరం రైతులు నాయిని రాఘవరెడ్డి, శ్రీకృష్ణ తమ అనుభవాలను శాస్త్రవేత్తలతో రైతులతో పంచుకున్నారు. వానాకాలం పంటల నేపథ్యంలో రైతులకు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని రైతులు కోరారు. కార్యక్రమంలో ఎంఏఓ రవినాథ్, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు న్యాయం

### అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



**మొయినాబాద్ మే 31( ప్రజా జ్యోతి )**మొయినాబాద్ మండలంలోని చిన్నమంగళారం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఇండ్లులేని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తూ మొదటి విడతలో 19 మందికి మరియు అదేవిదంగా శనివారం ఉదయం 22 మందికి ప్రొసిడింగ్ పత్రాలను ఇందిరమ్మ కమిటీ , గ్రామ మాజీ సర్పంచ్,గ్రామ సెక్రటరీ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో అందచేయడం జరిగింది.

ప్రొసిడింగ్ పత్రాలను అందుకున్న పేదలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం, చేస్తున్న సంక్షేమం మెచ్చుకుంటూ అందుకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కన్న తల్లిలాంటిది ప్రతి పేద వాడి కలను నిజం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గ్రామంలో పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

# ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

### మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతురావు

### చేవెళ్ల పట్టణ కేంద్రంలో జన సేవాదళ్ కవాతు ర్యాలీ




**చేవెళ్ల మే 31(ప్రజా జ్యోతి):**ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత్ రావు అన్నారు.చేవెళ్ల పట్టణంలోని సత్యసాయి గ్రామర్ హైస్కూల్లో తెలంగాణ రాష్ట్ర జన సేవాదళ్ శిక్షణ శిబిరం ఈనెల 26 వ తేదీ నుండి 31 వ తేదీ ఆరు రోజుల పాటు నిర్వహించారు. శనివారం జనసేవ దళ్ శిక్షణ శిబిరం ముగింపు సభ సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అధ్యక్షతన మండల కేంద్రంలోని శంకర్పల్లి చౌరస్తాలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత్ రావు హాజరై మాట్లాడుతూ..

కేంద్ర ప్రభుత్వము ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితులపై మైనారిటీల పైన దాడులు పెరిగాయని మతోన్మాదం పేరుతో మతోన్మాద మూకలు చెలరెగిపోతున్నాయని ప్రజలను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదరికం పెరిగిందని నిరుద్యోగం పెరిగిందని ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని రోజు రోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతూ ఉంటే భారతదేశంలో మాత్రం దానికి భిన్నంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయని దీని ద్వారా పరోక్షంగా ప్రజలపై పన్నుల భారం పడుతుందని పెరుగుతున్న అధిక ధరలను వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అంతకుముందు శంకర్పల్లి చౌరస్తా నుంచి మార్కెట్ యాడ్ మీదుగా చౌరస్తా వరకు జన సేవాదళ్ కార్యకర్తలు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి, పానుగంటి పర్వతాలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం ప్రభు లింగం, టి రామకృష్ణ, ఆర్ యాదగిరి, జనసేవ దళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్, కో కన్వీనర్ అనిల్ కుమార్,మురళి మోహన్, కర్ణ కుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, చందు యాదవ్, నాలుగు మండలాల కార్యదర్శిలు ఏం సత్తిరెడ్డి, సుధీర్, కే శ్రీనివాస్, నక్క జంగయ్య, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, గండిపేట్ మండల కార్యదర్శి స్వామి మహిళా విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, మీనాక్షి, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, రైతు సంఘం నాయకులు సుభాన్ రెడ్డి, సుధాకర్ గౌడ్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ, బాబురావు, జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.









## సీఎం రిలీఫ్ ఫండ్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ మే 31(ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ.4,55,500/- సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత 16 చెక్కులను మరియు శంభీపూర్ నివాసులు అర్కల శ్రీదేవి ప్లాస్టిక్ సర్జరీ కొరకు మంజూరు చేయించిన %=౦%.75,000 నిమ్స్ ఎల్ఓసిని లబ్ధిదారులు అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల శ్రీనివాస్ యాదవ్, సుధాకర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, డైరెక్టర్ అర్కల జీతయ్య, మునిసిపల్ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ శమీర్పేట్ రంగయ్య, నాయకులు ఆకుల బాబు, తిరుమలేష్, అర్కల సురేష్, ప్రవీణ్ నాయక్, నరసింహ రెడ్డి, మహేష్, మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ కృషి సంకల్ప అభియాన్ పై రైతులకు అవగాహన






**చేవెళ్ల మే 31(ప్రజా జ్యోతి):**రంగారెడ్డి జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని చేవెళ్ల మండల పరిధిలోని చన్వెల్లి, పామెన, గ్రామపంచాయతీలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంటల సాగు వ్యాయాన్ని తగ్గించడం, నూతన ఆవిష్కరణలపై స్థిరమైన వ్యవసాయ విధానాల స్వీకరణ పై అవగాహన కల్పించారు. దీని ద్వారా దిగుబడిని లాభాని పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీ కృష్ణ డాక్టర్ ప్రియ మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ ఉద్యానవనాధికారి కీర్తి కృష్ణ ఏ ఈ వోలు రమ్య స్వాతి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేసిన తర్వాతనే

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



**హైదరాబాద్, మే 31 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీ సబ్ ప్లాన్ ను ఏర్పాటు చేయాలని, బీసీలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట బీసీలకు స్తానిక సంస్థల ఎన్నికలల్లో, విద్య,ఉదోగ్య, రాజకీయ రంగాలల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి జేఏసీ, బీసీ కుల సంఘాల నాయకులు రిలే నిరహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 42 శాతం బీసీ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. చదువుకున్న బీసీ విద్యార్థులకు ఆర్టికల్ 15 సబ్ క్లాస్ 5 ఆధారంగా ప్రైవేట్ రంగంలో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మండల కేంద్రంలో బీసీ భవన్ ఏర్పాటు చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో బీసీలకు 56 అవకాశం కల్పించాలన్నారు. బీసీ విద్యార్థులు విదేశాల్లో చదువుకునే ఓవర్సీస్ స్కాలర్ షిప్ ను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పూలే ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పచ్చిపాల సుబ్బయ్య, బీసీ జన చైతన్య వేదిక నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు చింతకుంట శ్రీనివాస్ యాదవ్, బీసీ నాయకులు నారామోణి నరేష్ యాదవ్, గంగనమోనీ కిరణ్, దాసర్ల వెంకటస్వామి, సత్య శీలసాగర్, సంజీవ్ గౌడ్, శ్రీనివాస సాగర్, ఈర్ల చంద్రమౌళి, రాజేందర్ గౌడ్, అరవింద్ చారి, భాస్కర్, బీసీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు ప్రతిరూపం మరాఠా రాణి అహల్యబాయి హెూల్కర్

**అహల్య బాయి 300వ జయంతి ఉత్సవాలకు కార్యాచరణ సిద్ధం**

**నేడు నర్సాపూర్ చౌరస్తా బాబు జగ్జీవన్ రాం విగ్రహం నుండి శోభాయాత్ర**

**కార్యకర్తలు పిలుపునిచ్చిన మాధవరం కాంతారావు**



**బాలానగర్, మే 31 (ప్రజా జ్యోతి) :**సుపరిపాలనకు ప్రతిరూపంగా మరాఠా రాణి అహల్యాబాయి హెూల్కర్ నిలిచిందని భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు అన్నారు. ధర్మ పరిరక్షణకు, సుపరిపాలనకు, మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనమైన మరాఠా మాల్వా సామ్రాజ్యపు హెూల్కరు వంశ మహారాణి, రాజమాత, పుణ్యశ్లోక అహల్యాబాయి హెూల్కర్ 300వ (త్రిశత) జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జూన్ నేడు ఉదయం పది గంటలకు, బాలానగర్-నర్సాపూర్ చౌరస్తా, బాబు జగ్జీవన్ రాం విగ్రహం నుండి రాజు కాలనీ, అంబేద్కర్ విగ్రహం, వరకు శోభాయాత్ర ర్యాలీ చేపడుతున్నట్లు కాంతారావు పేర్కొన్నారు. ఈ ర్యాలీలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు యన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్, మాధవి, జయశ్రీ, మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ యస్.మల్లారెడ్డి పాల్గొంటారని, ఎన్నో హిందూ దేవాలయాలను, దర్మశాలలను నిర్మించి సనాతన హిందూ ధర్మ పరిరక్షణ చేసిన వీరవనిత అహల్యాబాయి హెూల్కర్ చరిత్రను నేటితరానికి తెలియజేస్తూ కొనసాగే శోభాయాత్రలో ప్రతిఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కాంతారావు పిలుపునిచ్చారు.

## నూతన పాలకమండలి డైరెక్టర్స్ ప్రమాణ స్వీకారోత్సవం

**మధు యాష్కీగౌడ్**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ డైరెక్టర్లుగా ప్రమాణం శ్రీకారం శనివారంనాడు ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, చేపడుతున్న కార్యక్రమాలు రేవంత్ రెడ్డి నాయకత్వంలో, దేవాలయానికి, సంబంధించిన కార్యక్రమాలు ఎంతో విజయవంతంగా పూర్తి చేస్తున్నాము. ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను దేవాలయానికి ఖర్చు చేయడానికి సహకరిస్తామని కొనియాడారు నూతన కమిటీ ని అభినందించారు ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా, మధుయాష్కి గౌడ్, మల్ రెడ్డి రామిరెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్, సేవాదళ్ నాయకులు మిద్దెల జితేందర్, ఏసీబీ కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు, శివశరణ్, గోపాల్ ముదిరాజ్ చంపపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు హాజరైనారు అని తెలియజేశారు, నూతనంగా ఎన్నికైన చైర్మన్ మాట్లాడుతూ దేవాలయం, ఎంతో పవిత్రమైనది ఇక్కడ భక్తులు మొక్కిన కోర్కెలను తీర్చే అభయ ఆంజనేయ స్వామిగా ప్రసిద్ధి చెందినాడు ఇక్కడికి విచ్చేసిన భక్తులకు సౌకర్యాలను, కలిగించే విధంగా, ప్రభుత్వం ద్వారా, నిధులు, రాబట్టడానికి కృషి చేస్తాము. ఆలయానికి సంబంధించిన ప్రతి విషయంలో, ముందంజలో ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో, ఓరుగంటి నరేష్ గుప్తా డైరెక్టర్, తదితరులు పాల్గొన్నారు


## నిత్య అన్నదానం కొరకు విరాళం అందజేత

**ఆలయం ఎంతో అభివృద్ధి చెందింది**

**కొత్త రవీందర్ రెడ్డి దంపతులు**




**నాగర్ కర్నూల్ 31 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ వాస్తవ్యులు కొత్త రవీందర్ రెడ్డి ధర్మపత్ని కొత్త రేణుకమ్మ దంపతులు శనివారం అచ్చంపేట నియోజకవర్గం లోని శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిలుతున్న శ్రీ ఉమామహేశ్వర ఆలయం వద్ద ప్రత్యేక పూజలు గావించి, ఆలయ అభివృద్ధితోపాటు నిత్య అన్నదానానిక దంపతులు 25వేల116 రూపాయలు ఆలయ చైర్మన్ మాధవరెడ్డి శ్రీనివాసరావు ఆలయ సిబ్బందికి చెక్కు అందజేశారు. అంతకుముందు అర్చకులు విరాళం అందజేసిన కొల్లాపూర్ వాస్తవ్యులు అయినా దంపతులకు ఆలయ అర్చకులు ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమామహేశ్వర క్షేత్రం దిన దినాన ఎంతో అభివృద్ధి చెందిందని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఆలయం వద్ద అన్ని మౌలిక వసతులతో పాటు ఎంతో దూరం నుంచి వచ్చిన భక్తులకు నిత్య అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది లక్ష్మయ్య భక్తులు తదితరులు ఉన్నారు



## లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మే 31(ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద బి.విజయ లక్ష్మి కి రూ.60,000/-, ఎర్రబెల్లి సుష్మ కు రూ.60,000/-ల సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందజేశారు..అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ పేదలకు కొండంత అండగా మారిందాన్నారు..రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పం అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## పండల హరినాథ్ గౌడ్ కు లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు-25



**హైదరాబాద్, మే 31 (ప్రజా జ్యోతి) :** వైద్య రంగంలో 35 ఏళ్లుగా సీనియర్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ గా ఎనలేని కృషి చేసిన పి.హరినాథ్ గౌడ్ పదవి విరమణ సందర్భంగా లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు-2025ను ఎస్ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ముఖ్య కో-ఆర్డినేటర్ జీ.వేణుగోపాల్ టీపీసీసీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు కాశమాని షాంరావ్ ముదిరాజ్ తో కలసి ఘనంగా సన్మానించి అందజేశారు. అమెరికా పర్యటనలో ఉన్న టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పవన్ రెడ్డి, టిఎన్జీవోస్ ఉపాధ్యక్షులు మాచర్ల రవీందర్, కొత్త మనోహర్ ముదిరాజ్, మానిక్ రావ్, కిష్టయ్య, సరూర్ నగర్ దవాఖాన వైద్య సిబ్బంది సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## సామాజిక బాధ్యతగా వి-గార్డ్ సేవా కార్యక్రమాలు

**హైదరాబాద్, మే 31 (ప్రజా జ్యోతి) :**విద్య, వైద్యం, వృత్తి శిక్షణ తదితర రంగాలపై దృష్టిపెట్టి కొన్నివేల మంది జీవితాలు బాగు చేయడమే లక్ష్యంగా వి-గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో 2024-25 ఆర్థిక సం.లో రూ.1.23 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులు చేపట్టిందని ఆ సంస్థ ప్రతినిధి డాక్టర్ రీనా మిథున్ చిట్టిలప్పిలి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా ఎఫ్ టు ఫిష్ అండ్ ఫ్లేష్ ప్రారంభం



**ప్రజా జ్యోతి ఎల్బినగర్ ప్రతినిధి** బి. ఎన్ రెడ్డి నగర్ నందు నూతనంగా 2 ఫిష్ అండ్ ఫ్లేష్ మార్కెట్ ప్రారంభం జరిగింది ఈ మార్కెట్ నందు అన్ని రకాల చేపలు, లైవ్ ఫిష్, మట్టన్, చికెన్,పీతలు సరసమైనా ధరలకు ప్రజలకు అందిస్తూ వారి మన్నెలను పొందడం మాకు ఎనలేని సంతోషాన్ని కలిగిస్తుంది అని నిర్వాహకులు ఎ.అనిల్ కుమార్, ఎస్.వరుణ్ కుమార్, రమేష్,జానకిరామ్ పేర్కొన్నారు రాబోయే రోజుల్లో రుచికరమైన వంట చేసి కూడా అందించగల మనీ అన్నారు ఈ కార్యక్రమ ముఖ్య అతిధి గా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, బి. ఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ లక్ష్మి ప్రసన్న, వనస్థలిపురం ఎ. సి పి కసి రెడ్డి పాల్గొన్నారు

## ఘనంగా వివాహ వార్షికోత్సవం



**రాయికోడ్ మే 31 (ప్రజాజ్యోతి)** గృహ రంభ ఇన్ఫ్రా అండ్ డెవలపర్స్ అధినేత మల్లికార్జున స్వామి వివాహ వార్షికోత్సవం భాగంగా జంబిగి గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తిరుమల శ్రీకాంత్ పుణ్య దంపతులకు హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. చిరకాలం ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతంగా జీవిస్తూ, ఇలాంటి పెళ్లి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు.

# బిఆర్ఎస్ పార్టీలో చిచ్చు పెట్టింది బీజేపీ అగ్ర నాయకత్వం కాదా?

### బిఆర్ఎస్, బిజెపి ఇవాళ గొడవ, రేపు కలయిక! ఇదే కదా ఊసరవెల్లి రాజకీయాలు

### బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు రాష్ట్రంలో కాంగ్రెస్ కు వస్తున్న ఆదరణను డైవర్ట్ చేయాలని కొత్త నాటకాలు ఆడుతున్నారు

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, మే 31 (ప్రజా జ్యోతి) :**బిఆర్ఎస్, బిజెపి ఇవాళ గొడవ, రేపు కలయిక! ఇదే కదా ఊసరవెల్లి రాజకీయాలు అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు.గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ బీజేపీ, బిఆర్ఎస్ ఒక్కటే అని మేము మొదటి నుంచి చెబుతున్నామని, కవిత మాటలతో ఆ విషయం ఋజువు అయిందని, బిఆర్ఎస్, బీజేపీలో విలీనం చేయాలని చూస్తున్నారు అని కవిత ఇప్పుడు అంటుంది, ఆల్రెడీ కేసీఆర్ బిఆర్ఎస్ ను ఎప్పుడో బీజేపీ లో కలిపిండు, మేము 2023 లోనే బీజేపీ, బిఆర్ఎస్ లు ఒక్కటే అని అప్పుడు పీసీసి అధ్యక్షుడు, ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ బలపడుతుందో ఆనాడు కేసీఆర్ జాతీయ పార్టీ అని కేసీఆర్ కొత్త డ్రామా లేపిండు అని అన్నారు. బిఆర్ఎస్ తో లోపాయికారి ఒప్పందం తోనే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ వల్లే బీజేపీ 8 ఎంపీ సీట్లు గెలిచిందని అన్నారు. 10 ఏళ్లు బీఆర్ఎస్ పార్టీ మోసం చేసి, అన్ని వర్గాలను మోసం చేస్తూ దారుణమైన పరిపాలన చేశారు అని, ప్రజల సమస్యలపై ఒకటి కూడా మాట లేదు, కానీ అధికారం కోసం మాత్రం ప్లాన్లు ఫుల్లు చేస్తారన్నారు. ఒక్కో ఎన్నిక వచ్చినప్పుడు ఒకరిని తిడితే, ఎన్నికల తర్వాత మళ్ళీ చేతులు కలుపుతారు అని అన్నారు. కల్వకుంట్ల పార్టీ మునిగి పోయే నావ కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకొని ఎవరు మునిగి పోలేదు దానికి ఉదాహరణ మీ నాయన కేసీఆర్ కాంగ్రెస్ ను నమ్ముకొని మీ నాయన కేసీఆర్ ఎదిగిండు, దేశ ప్రజాస్వామ్యం ఉన్నంత వరకు కాంగ్రెస్ బ్రతికే ఉంటుంది అని అన్నారు. బీజేపీ నేతలు ఎలా అమ్ముడు పోయారో రాజాసింగ్ చెప్పారని, ఆయన ఆరోపణలపై కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటలకు సమాధానం చెప్పే దమ్ముందా అని అన్నారు. బీఆర్ఎస్ మూడు ముక్కలాటలో సూత్రదారులు, పాత్రధారులు బీజేపీ పార్టీ నే అని అన్నారు. ఈ దేశంలో ఏ ప్రాంతీయ పార్టీనైనా మీతో స్నేహం చేసిన పాపానికి తిమింగలం లెక్క మింగేస్తారు అది మీకున్న నైజం అని అన్నారు. ఆ ప్రాంతీయ పార్టీలకు జీవ సత్వాలు లేకుండా నాశనం చేసే పార్టీ బీజేపీ అని అన్నారు. ఆ కుటుంబం మధ్య చిచ్చు పెట్టింది బీజేపీ నాయకులు కాదా? బండి సంజయ్ రేవంత్ రెడ్డి దేశ ద్రోహి అంటుండు, సీజ్ ఫైర్ ఎందుకు అమలు చేశారు. దేశ ప్రజలకు తెలియ జేయండి అనడం దేశ ద్రోహమా? బండి సంజయ్, కిషన్ రెడ్డి తమ ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం దౌర్భాగ్యం. ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన సాగిస్తుండు 17నెలల కాలంలో చెప్పినవి, చెప్పనవి అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నం అని అన్నారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక అర్హత బండి సంజయ్, కిషన్ రెడ్డి లకు లేదన్నారు. ట్రంప్ ప్రలోభాలకు ప్రధాని మోదీ లొంగిపోయారని, దేశ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన వాళ్ళు రాహుల్ గాంధీ పై విమర్శలు చేస్తున్నారని, యుద్ధ టైంలో కాంగ్రెస్ పూర్తి మద్దతు ఇచ్చిందని, సైనికులకు రాహుల్ గాంధీ అండగా నిలిచారని అన్నారు. ట్రంప్ కి తలొగ్గి యుద్ధం ఎందుకు అపారని దేశ ప్రజలు ప్రశిస్తున్నారని, మోదీ, కేంద్ర మంత్రులు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.

# విధి నిర్వహణలో... చిత్తశుద్ధి, అంకితభావం కలిగిన అధికారి ప్రభాకర్

**గజ్వేల్, మే31 (ప్రజా జ్యోతి):** విధి నిర్వహణలో చిత్తశుద్ధి, అంకితభావం కలిగిన ప్రభాకర్ లాంటి అధికారులు చాలా అరుదుగా ఉంటారని పంచాయతీరాజ్ సిఇ జోగారెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. శనివారం వర్గల్‌లో జరిగిన పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ ప్రభాకర్ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు ప్రసంగించారు.



రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మక గజ్వేల్ నియోజకవర్గంలో విధి నిర్వహణ అంత సులభం కాదని, అయితే ప్రజలకు ఉపయుక్తమైన పనులకు ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం ప్రజా సంబంధాలను కలిగి ఉన్న ప్రభాకర్ నాణ్యతతో కూడిన పనులు చేపట్టి ప్రజల మెప్పు పొందినట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా 42 ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగ ప్రయాణంలో ఎంతోమంది క్రింది స్థాయి అధికారులకు స్ఫూర్తినిచ్చి ప్రోత్సహించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అవసరమైన పనులు చేపట్టి అధికారులను, ప్రజా ప్రతినిధులను మెప్పించి బాధ్యతతో కూడిన అధికారిగా పేరు తెచ్చుకున్నట్లు ప్రశంసించారు. కాగా అభివృద్ధి పనుల్లో ఎలాంటి కాంప్రమైజ్ లేకుండా దీర్ఘకాలిక మన్నికకు ప్రాధాన్యత ఇచ్చి గజ్వేల్ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించినట్లు పేర్కొన్నారు. డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలకు ప్రాధాన్యత ఇస్తూ డిప్యూటీ ఈఈ ప్రభాకర్ చక్కటి



అధికారిగా పేరు తెచ్చుకున్నట్లు తెలిపారు. అయితే మరికొంత కాలం పంచాయతీరాజ్ శాఖలో సేవలు కొనసాగించాలని సూచించినప్పటికీ ఆరోగ్యరీత్యా వద్దని తన అభిప్రాయాన్ని నిర్మోహమాటంగా చెప్పినట్లు వివరించారు. కాగా మొదటగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి, పంచాయతీరాజ్ సిఇ జోగారెడ్డి, ఎస్సీ నరేందర్ రెడ్డి, ఈఈ చిరంజీవి చారి, తహసిల్దార్లు రఘువీర్ రెడ్డి, ఆరిఫా, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఎంపీడీవో మచ్చేందర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ హారిత, ఆయా మండలాల మాజీ ఎంపీపీలు, జెడ్పిటిసిలు, నేతలు లతా రమేష్ గౌడ్, నిమ్మ రంగారెడ్డి, మోహన్, బాలు యాదవ్, విద్యా కుమార్, రామచంద్రం యాదవ్, అర్జున్ గౌడ్, సింగం సత్తయ్య, బాల్రెడ్డి, పోచయ్య, వర్గల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి తదితరులు ఆయనను ఘనంగా సత్కరించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బాలానగర్, మే 31 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వర్షాకాలంలో జీహెచ్ఎంసీ దోమల నిర్మలకు చర్యలపై ఎంటమాలజీ డిపార్ట్మెటు ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ మొత్తం కాలనీలో బస్తీలలో వర్షపు నీరు ఎక్కడెక్కడ చేరుతుందో అక్కడ రసాయనాలు పిచికారి చేసి దోమలు వృద్ధి కాకుండా చర్యలు తీసుకునే విధంగా శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ సోనీ, ఎస్ఎఫ్ఐ యాదిలాల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రధానంగా దోమల ద్వారా సంక్రమించే వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఉన్నాయని, మన ఆరోగ్యాన్ని క్షీణింప చేసే దిశగా దోమలు శ్రేయస్సుపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు.

దోమలు మలేరియా, డెంగ్యూ, ఫ్లూ వైరస్ జ్వరం, చికున్‌గున్యా మరియు జికా వైరస్ వంటి వ్యాధులు సంక్రమిస్తాయని, ఈ వ్యాధులు తీవ్రమైన అనారోగ్య కారణంగా వ్యాధుల పట్ల తప్పనిసరిగా చికిత్స తీసుకోవాలని తెలిపారు. ఆయా దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

దోమల నివారణకు సిబ్బంది బస్తీలు కాలనీలలో ఫాగింగ్ నిర్వహించాలని, నీటితేమ ఉన్న ప్రాంతాల్లోని నాలాలు, చెరువులో ఆయిల్ బాల్స్ వదిలేయాలని తెలిపారు. దోమల నివారణ మందు స్ప్రేయింగ్, గెమాక్సిన్ పౌడర్లు వాడాలన్నారు. సంబంధిత ఆరోగ్య కేంద్రాలలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా జ్వరం అనిపిస్తే వైద్య సిబ్బందికి వెంటనే తెలియజేయాలన్నారు. చిన్నారుల దోమ తెరల వినియోగంపై అవగాహన కల్పించారు. వేసవిలో శరీరంలో నీటి శాతం తగ్గుతుందని, తరచుగా నీరు, ద్రావణాలు తీసుకోవాలని, లేకపోతే శరీర ఉష్ణోగ్రతలు పెరుగుతాయని తెలిపారు. పిల్లల విషయంలో మరింత శ్రద్ధ చూపాలని వివరించారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే చేపట్టి జ్వర లక్షణాలున్న వారిని గుర్తించిన వెంటనే నిర్ధారణ పరీక్షలు జరపాలని ఆదేశించారు.

సిబ్బంది సమన్వయంతో దోమల నివారణా చర్యలు చేపట్టి, డ్రైడే పాటించేలా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి సమిష్టి కృషితో వ్యాధులు ప్రబలకుండా నివారించవచ్చున్నారు.

# అహిల్యా బాయి హొల్కర్ జయంతి వేడుకలు..

### మహా పాదయాత్రలో పాల్గొన్న బానుక నర్మద...





**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ మే 31 (ప్రజా జ్యోతి)...** సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి అద్వర్యం లో రాజమాత అహిల్యా బాయి హొల్కర్ 300 లవ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా నిర్వహించిన మహా పాద యాత్ర లో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ పాల్గున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన పేరు రాజమాత అహిల్యాబాయి హొల్కర్.అని న్యాయం, ధర్మం, పరిపాలనా దక్షతకు ఆమె ప్రతీక.అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తులు సేవించడం ఆరోగ్యానికి హానికరం

### పొగాకు ఉత్పత్తి వ్యతిరేక దినోత్సవంలో అధికారులు.

### పాల్గొన్న సైక్రియాట్రిస్ట్ ప్రదీప్ కుమార్.



**ప్రజాజ్యోతి మే 31.(గద్వాల డివిజన్)**గద్వాల జిల్లా కేంద్రంలో శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని అధికారులు ఘనంగా జరుపుకున్నారు.జోగులాంబ గద్వాల జిల్లా డిఎంహెచ్ఓ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరిగిన "పొగాకు వ్యతిరేఖ దినోత్సవ కార్యక్రమంలో అధికారులుమాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు సేవించడం వల్ల కలిగే అనారోగ్య కారణాలను ప్రజలకు తెలియజేసే లక్ష్యంతో ఏటా మే 31 న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సిగరెట్లు చుట్టలు బీడీలు గుట్కా కైని జర్ధ మొదలైనవన్నీ పొగాకు ఉత్పత్తులేనని ఇందులో ఉండే నికోటిన్ వదల్లేని అలవాటుగా మారి మానవులను వ్యసన పరులను చేస్తుందని ధూమపానం ప్రభావం ఊపిరితిత్తులపై నేరుగా పడుతుందని అంతేగాక గుండె సంబంధిత జబ్బులు సంతానలేమి సమస్యలు అధికం అవుతాయి అన్నారు. ప్రజలను చైతన్యపరచడం ఈరోజు ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.. అనంతరం పొగాకుపై ప్రతిజ్ఞ చేశారు.. ఇట్టి కార్యక్రమానికి జిల్లా ఎన్సిడి సమన్వయ కార్యకర్త శ్యాంసుందర్ ఎం సి హెచ్ సెంటర్ సూపర్వైజర్ సుబ్బలక్ష్మి, వి సీ సీఎం శ్రీలక్ష్మి, ఏఎన్ఎం గ్రేస్ లక్ష్మి అర్బన్ హెల్త్ సెంటర్ అందరు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా లోకమాత రాణి అహిల్య బాయి హొల్కర్ 300 వ జయంతి వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 31 (ప్రజా జ్యోతి)** లోకమాత రాణి అహల్య బాయి హొల్కర్ 300 వ జయంతోత్సవ వేడుకలు శ్రీ ఇంద్రప్రస్థ కాలనీ లో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయమున బిజెపి పార్టీ యువ నాయకురాలు, ప్రముఖ సంఘ సేవకురాలు లయ కాలం శెట్టి ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హారతి వందనమిస్తూ శ్రీ ఇంద్రప్రస్థ కాలనీ వీధుల్లో శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయ కాలం శెట్టి మాట్లాడుతూ లోకమాత రాణి అహల్య బాయి హొల్కర్ పాలనలో ప్రజలు ఎంతో సుఖ సంతోషాలతో జీవించేవారని, ఆమె పాలన మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లిందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఆమె ఆధ్వర్యంలో దేవాలయాల నిర్మాణ పునరుద్ధరణకై ఆమె నడుం బిగించింది అన్నారు. నేటి యువత ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా కాలనీవాసులు లోకమాత ను పోలిన మాస్కులను ముఖానికి ధరించి శోభయాత్ర నిర్వహించడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.

# 'షైన్స్'ను విడుదల చేసిన ఐటీసీ సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్




**హైదరాబాద్, మే 31 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ ఫుడ్ విభాగ ఉత్పత్తుల సంస్థ ఐటీసీ సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్, తమ మామ్స్ మ్యాజిక్ షైన్స్ షైనీ బటర్(వెన్న) కుకీని విడుదల చేసినట్లు ఐటీసీ లిమిటెడ్ బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హారిస్ షేర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇది బటర్ కుకీ ప్రియులకు ఆనందకరమైన కొత్త అనుభవాన్ని అందిస్తామనే వాగ్దానం చేస్తోందన్నారు. ఒక తల్లి తన బిడ్డలో ప్రతిభను బయటకు తీసుకువచ్చినట్లే, ఈ కరకరలాడే, వెన్నతో కూడిన కుకీని సున్నితమైన చక్కెర గ్లేజింగ్ ద్వారా ప్రత్యేకంగా తయారు చేశారని పేర్కొన్నారు. ఇది కుకీ యొక్క మెరుపును సజీవంగా తెస్తుందన్నారు. దీని కోసం, మామ్స్ మ్యాజిక్ నదియా మొయిదుతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన కొత్త టీవీసీని విడుదల చేసినట్లు తెలిపారు. రుచి, ఆకృతిని పెంచే ప్రత్యేకమైన మెరిసే చక్కెర గ్లేజింగ్‌తో రూపొందించబడిన, ఈ కుకీలో నోరూరించే వెన్న నింపబడిందని, కుకీ కొరికిన ప్రతిసారీ మహోన్నతమైన, సంతృప్తికరమైన రుచిని అందిస్తుందన్నారు. దీనిలోని కరకరలాడే ఎనిమిది పొరలు ఒక ప్రత్యేకమైన, నోటిలో కరిగిపోయే అనుభవాన్ని సృష్టిస్తాయి, అసమానమైన ట్రీట్‌గా మారుస్తాయని తెలిపారు. రోజువారీ స్నాక్స్ అనుభవాన్ని షైన్స్ మెరుగుపరుస్తుందన్నారు. ఇది పగటిపూట తినడానికి, టీ-టైమ్ క్షణాలను ఆస్వాదించటానికి సరైన అనుబంధంగా మారుస్తుందన్నారు.

# అద్దాల మందిరంలో కొలువైన సీతారాములకు పూజలు

### ఘనంగా నిర్వహించిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు

### శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయి

**గజ్వేల్ మే 31 (ప్రజా జ్యోతి)**సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లో శ్రీరాముడు జన్మించిన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల మందిరంలో కొలువైన సీతారాములకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీరామ అంటే సంస్థ శుభాలు కలుగుతాయన్నారు. అన్ని సంపదలు హరించుకునిపోయేవే ఒక ఆధ్యాత్మిక సంపద తప్ప. శాశ్వాతమైనది, జ్ఞానప్రపంచాన్ని అవిష్కరింప జేసేది ఒక ఆధ్యాత్మిక సంపద మాత్రమే అన్నారు. ప్రతి రోజు రామనామాన్ని లక్షల మంది భక్తులు రామకోటి సంస్థ ద్వారా లోక కళ్యాణర్థం రామనామాన్ని లిఖించి తరిస్తున్నారన్నారు



# ఇంటి నుండి బయటకు వెళ్లిన యువతి అదృశ్యం



**అబ్దుల్లాపూర్ మెట్టు మే31 (ప్రజా జ్యోతి)** ఇంటి నుండి బయటకు వెళ్లి ఓ యువతి కనిపించకుండా పోయిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్మెట్ మండలం కోహెడ గ్రామానికి చెందిన పటేల్ గూడెం శివాని (29) శుక్రవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో తన తల్లి శాంతమ్మ స్వీపర్ పని చేసేందుకు ఇంటి నుండి బయటకు వెళ్లే సమయంలో తన కూతురు ఇంట్లోనే ఉంది. ఆ తరువాత శివాని ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకి వెళ్లిపోయింది. తల్లి శాంతమ్మ తన పని ముగించుకొని తిరిగి ఉదయం 8:30 గంటలకు ఇంటికి చేరుకోగా తన కూతురు కనిపించలేదు. ఇరుగుపొరుగు ఇళ్లల్లో పరిసర ప్రాంతాల్లో బంధువుల ఇళ్లలో వెతికిన జాడ తెలియలేదు. దీంతో శాంతమ్మ శనివారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో తన కూతురు కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# ఆపరేటర్ రఘుపతికి ఉద్యోగ విరమణ



**నర్సాపూర్/కౌడిపల్లి(ప్రజాజ్యోతి)**విద్యుత్ శాఖలో తనదైన శైలిలో 36 సంవత్సరాలుగా నిరంతరం పనిచేస్తూ తనకంటూ ఓ పేరు ప్రఖ్యాతలను సంపాదించుకున్న రాజపేట సబ్‌స్టేషన్ ఆపరేటర్ రఘుపతికి శనివారం ఉద్యోగ విరమణ విద్యుత్ శాఖ అధికారులు ఘనంగా జరిపారు. శనివారం మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో ఆయనకి వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు పూలమాల, శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. విద్యుత్ శాఖలో 36 సంవత్సరాలుగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహపూర్వకంగా మెదులుకొని అందరి మన్ననలను పొందారన్నారు. ప్రతి ఒకరి జీవితంలో ఉద్యోగ విరమణ అనివార్యమని ప్రతి ఒక్కరూ వారి భావిజీవితంలో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ సాయికుమార్, ఫోర్ మెన్ మోతీలాల్, లైన్ ఇన్స్పెక్టర్లు ప్రకాష్ రావు, శ్రీనివాస్, శివరాం, పూల్ సింగ్, మల్ల గౌడ్, శివకుమార్, నాగరాజు, పోచయ్య, చంద్రకాంత్, సురేష్, విజయ్, చారి, మాణిక్యం, పోల్ టు పోల్ సుధాకర్, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంటల యాజమాన్య పద్ధతులు పాటించాలి

**అధికంగా ఎరువులు వాడరాదు**

**ఐ సి ఏ ఆర్ శాస్త్రవేత్తలు రైతులకు సూచనలు**

**రాయపోల్ మండల వ్యవసాయ అధికారి నరేష్**

**రాయపోల్ మే 31 ప్రజా జ్యోతి** రైతులు ఆధునిక పద్ధతులను పాటిస్తూ రసాయన మందుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్త డా.రవి, సీఆర్ఐడీఏ శాస్త్రవేత్త డా.శరత్ చంద్రన్, ఏన్ఏఏఆర్ఏం శాస్త్రవేత్త డా.పి సి మీనా లు అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రం, తిమ్మక్ పల్లి గ్రామంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ ఐసీఏఆర్ శాస్త్రవేత్తలు పర్యటించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు వానకాలం సమాయత్తం గురించి, విత్తన కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి,విత్తనాలు కొన్న తర్వాత రైతులు ఖచ్చితంగా బిల్లు తీసుకోవాలని, బిల్లు ప్రాముఖ్యత గురించి వివరించటం జరిగిందన్నారు.అదే విధంగా నేల యొక్క ఆరోగ్యం, మట్టి నమూనా సేకరణ మరియు మట్టి పరీక్షల వలన కలిగే లాభాలు వివరించడం జరిగిందన్నారు. అలాగే వరి, మొక్కజొన్న, ప్రత్తి పంటల సాగు గురించి ఎరువుల యాజమాన్యం గురించి, అదే విధంగా పైన తెలిపిన పంటల అధిక దిగుబడినిచ్చే రకాలను సూచించడం జరిగిందన్నారు. సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా రైతులకు కలిగే లాభాల గురించి చెప్పడం జరిగిందన్నారు. అలాగే ప్రకృతి మరియు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. పిఎం కిసాన్ యాప్ ద్వారా వాతావరణ సూచనలను పొందవచ్చని తెలియజేశారు. అలాగే వరి, ప్రత్తి మరియు మొక్కజొన్నలు వాడే వివిధ యంత్రాలను అలాగే డ్రోన్ల ఉపయోగం వలన కలిగే లాభాల పైన రైతులకు అవగాహన కల్పించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు గురించి వివరించారు. అదే విధంగా వ్యవసాయ సమాచారం పొందడానికి కిసాన్ సారథి పోర్టల్ గురించి రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు.



ఇది ఇలా ఉండగా మండలంలోని ఫర్టిలైజర్ దుకాణదారులు ఇష్టానుసారంగా విత్తనాలు, ఎరువులు విక్రయిస్తున్నారని అమ్మినవాటికి బిల్లులు ఇవ్వడం లేదని, ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు విక్రయిస్తున్నారని అలాగే స్టాక్ ఉన్న ఎరువులు విత్తనాలను అమ్ముతున్నారని మండిపడ్డారు. మండలానికి శాస్త్రవేత్తల బృందం వస్తే రైతులకు సరైన సమాచారం అందించడంలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ నరేష్, ఏఈఓ రజిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# విదేశీ విద్య కోసం దరఖాస్తులు చేసుకోవాలి

**జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్ బాబు.**



**ప్రజాజ్యోతి మే 31.(గద్వాల డివిజన్)**ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం కింద 2025 (స్ప్రింగ్ సీజన్) విద్యా సంవత్సరానికి గాను విదేశాలలో ఉన్నత విద్య నభ్యసించే మైనారిటీ విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హత గల మైనారిటీ విద్యార్థులు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, జైనులు మరియు పార్శీలు) పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయుటకు డిగ్రీ(ఇంజనీరింగ్) లో 60% మార్కులు ఉండి మరియు పీజీలో 60% మార్కులు వచ్చి డాక్టరేట్(పి హెచ్ డి) చేయాలనే విద్యార్థులు (01- 01- 25 నుండి 30-06-2025) వరకు ఎంపిక చేయబడిన విదేశీ యూనివర్సిటీ లో అడ్మిషన్ పొందిన విద్యార్థులు మాత్రమే అర్హులని తెలిపారు. ఆన్లైన్ వెబ్సైట్ నందు జూన్ 1 నుండి 30వ తేది వరకు సాయంత్రం గం.5:00 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆన్లైన్ చేసిన దరఖాస్తులను జూలై 31వ తేదీ లోపు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం, %ఖీ-8,1౯% ఫ్లోర్ నందు సమర్పించాలని తెలిపారు. ఇతర వివరములకు 8099059007 నెంబరు సంప్రదించాలని ఈ ప్రకటన ద్వారా ఆయన కోరారు.

# చలో సెక్రటేరియట్ కార్యక్రమంకు వెళ్లకుండా ముందస్తు అరెస్ట్



**హుస్నాబాద్, మే 31 (ప్రజా జ్యోతి):**జీవో 317 కు వ్యతిరేకంగా చేపట్టిన చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్తున్న ఉపాధ్యాయులను శనివారం ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో చెప్పినట్లుగా 317 జీవో బాధితులకు న్యాయం చేకూరేలా మా స్థానికత ఆధారంగా మా సొంత జిల్లాలకు పంపించి జీవో 317 బాధ్యులందరికీ న్యాయం చేయాలని కోరారు. ఈ ప్రజా ప్రభుత్వంలో కూడా మాకు న్యాయం జరగక మమ్మల్ని చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకోవడం చాలా శోచనీయం అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జీవో 317 బాధితులందరికీ తగిన న్యాయం చేయాలన్నారు. ముందస్తు అరెస్టు అయిన వారిలో వేముల శ్రీనివాస్, గాజుల రమేష్, కక్కర్ల రవీందర్, బోనగిరి రాజేందర్, మొగిలి, భూక్య తిరుపతి లు ఉన్నారు.

# మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశం

### మంత్రి కొండా సురేఖ

### దేశంలోనే మొదట సారి డ్రోన్ ల పంపిణీ

### మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి , మే 31 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :-మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.దేశంలోనే మొదటి సారి గా డ్రోన్ ల పంపిణీ చేయడం జరిగిందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.నమో డ్రోన్ దీదీ కార్యక్రమంలో భాగంగా 11 మండలాల నుంచి 57 మంది శిక్షణ నిర్వహించగా అందులో మొదటి సారిగా 26 మంది డ్రోన్ లు అందిస్తున్నామన్నారు. రెండో విడత మిగతా వారికి డ్రోన్ లు







అందిస్తామని తెలిపారు.డ్రోన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శిక్షణ సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3 నుంచి 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

### జిల్లా కేంద్రంలో ఒక పరీక్ష కేంద్రం

### డీఈఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్, మే 31-ప్రజా జ్యోతి** జూన్ 3వ, తేది నుంచి 11 వరకు పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయని జిల్లా వ్యాప్తంగా 332 మంది విద్యార్థులు దరఖాస్తు చేయగా,జిల్లా కేంద్రంలోనే ఒక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు.

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతిలో వివిధ సబ్జెక్టుల ఫలితాల్లో తప్పిన 332 మంది విద్యార్థులకు అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి జూన్ 11వ తేదీ వరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో నిర్వహించనున్నామని,ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు జరుగుతాయని,మొత్తం 332 మంది దరఖాస్తు చేసుకున్నారని వీరిలో 212 మంది బాలురు,120 మంది బాలికలున్నరన్నారని,

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని,హాల్ టికెట్లను ఇప్పటికే విడుదల చేశామని,పాఠశాలల నుంచి హాల్టికెట్లను తీసుకొని విద్యార్థులు పరీక్షల సమయాన్ని కంటే ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని,కేవలం 5 నిమిషాల ఆలస్య సమయానికి అనుమతి ఉంటుందని తెలిపారు.ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టుల ఉపాధ్యాయులు విధిగా సప్లమెంటరీ పరీక్షలకు విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డిఇఓ రమేష్ కుమార్ అన్నారు.

## పొగాకు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది

### న్యాయ సేవ అధికార సంస్థ ఇంచార్జ్ సెక్రటరీ

### వెంకట్ రామ్



**నాగర్ కర్నూల్, మే 31 ప్రజా జ్యోతి** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇన్చార్జ్ సెక్రెటరీ ఎన్.వెంకట్ రామ్ జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన వరల్డ్ నో- టొబాకో డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కోర్టు ఉద్యోగులకు పొగాకు మరియు దాని ఉత్పత్తులు వాడం పై ప్రతిజ్ఞ చేయించారు.


అనంతరం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 31వ తేదీన వరల్డ్ నో టొబాకో డేను జరుపుకుంటామని పొగాకు మరియు దాని ద్వారా తయారు అయ్యే సిగరెట్లు బీడీలు ఇతర ఉత్పత్తులు వాడడం వల్ల జరిగే పరిణామాలను వివరిస్తూ పొగాకు వాడడం వల్ల ఊపిరితిత్తులు, నోరు,అన్నవాహిక మరియు గర్భాశయం వంటి అనేక రకాల క్యాన్సర్లకు దారితీస్తుంది అన్నారు పొగాకు వినియోగం కారణంగా ప్రతి సంవత్సరం కోటి మందికి పైగా మరణిస్తున్నారు,పొగాకు ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా పర్యావరణాన్ని అనేక రకాలుగా ప్రభావితం చేస్తుందని పొగాకు వినియోగం వల్ల కుటుంబంలో ఒకరు అనారోగ్యం పాలైతే కుటుంబం మొత్తం ఇబ్బందులకు గురవుతుందని తద్వారా కుటుంబం ఆర్థికంగా మరియు ఆరోగ్యపరంగా ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారు.కాబట్టి అందరూ పొగాకు మరియు పొగాకుతో తయారయ్యే పదార్థాలను వినియోగించరాదని, చుట్టుప్రక్కల ఉండే వారికి అవగాహన కల్పించాల న్నారు.ఈ కార్యక్రమంలో సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీ నిధి,కోర్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పాలెం వెంకన్న ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు



**నాగర్ కర్నూల్, మే 31 ప్రజా జ్యోతి** బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలర్మేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగినట్లు ప్రధాన అర్చకులు రామానుజచార్యులు ఓ ప్రకటన లో తెలిపారు. 12 కుటుంబాలతో సామూహికంగా వ్రతాలు చేశారని ,శ్రీసత్య నారాయణ స్వామి వారి వ్రత కథ విన్నా, పూజించిన,విశేష ఫలితం ఉంటుందని, భక్తులకు సంకల్పించిన కోరికలు నెరవేరుతాయని అన్నారు.ప్రతి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు దేవాలయంలో చేయనున్నట్లు తెలిపారు. ప్రతి శని వారం భక్తులకు పాలెం బాలాజీ అన్నదాన సత్రం నందు ఉచితంగా భోజన వసతి ఏర్పాటు చేసినట్లు మాజీ ధర్మకర్త గాడి సురేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జయంత్,చక్రపాణి, ఆలయ సిబ్బంది పురుషోత్తం,ఆర్. శివకుమార్, బాబయ్య భక్తులు పాల్గొన్నారు.

## “కర్మన్ ఘాట్ ఆంజనేయ స్వామి టెంపుల్ డైరెక్టర్ గా పూల నాగరాజు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** కర్మన్ ఘాట్ శ్రీ ధ్యాన ఆంజనేయ స్వామి టెంపుల్ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు ఎస్ కి గౌడ్ గారిని ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అడ్వైజర్ కమిటీ మెంబర్గా ఎన్నికైన శుభ సందర్భంగా అన్నగారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది మరియు నూతన ధర్మకర్తగా మా ఆప్తమిత్రుడు పూల నాగరాజు నియమితులైన సందర్భంగా వారి కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ మరియు కార్తీక్ ముదిరాజ్ విశాల్ గౌని భాను ప్రకాష్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు

## పౌర హక్కులపై పోలీసు, రెవెన్యూ అవగాహన సదస్సు



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా దళితవాడలో ఏర్పాటుచేసిన సమావేశంలో దళితులను వారికున్నటువంటి సమస్యలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా గ్రామంలో దేవాలయాల్లోకి వెళ్లే సమయంలో కానీ కులాన్ని ఉద్దేశించి గాని ఎవరైనా మీకు ఇబ్బంది పెడుతున్నారా అని అధికారులు ప్రశ్నించగా అందుకు అలాంటిదేమీ లేదు అందరం కలిసికట్టుగా ఉంటున్నాం ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు అని దళితులు అధికారులకు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్ఐ సాయి శ్రీకాంత్ మాట్లాడుతూ..ప్రతి పౌరుడు కి రాజ్యాంగం కల్పించిన అతిగొప్ప వరం పౌర హక్కులని వాటిని ప్రతి ఒక్క పౌరుడికి సమానంగా అందించవలసిన బాధ్యత అధికారులమైన మాపై ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు,చిరంజీవి గ్రామస్తులు గంగమొల్ల శంకరయ్య, తలారి గోవర్ధన్, డప్పు పెంటయ్య, కంకర మొగులయ్య, కునదొడ్డి అనిల్ కుమార్, కొటంగారి మల్లయ్య, కోలపల్లి అనిల్, భవాని నగేష్, కోలపల్లి హర్షవర్ధన్, కంకర రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ చేసిన అసిస్టెంట్ మేనేజర్ కు ఘన సన్మానం



**కొల్చారం(ప్రజాజ్యోతి)** ఆర్టీసీ శాఖలో తనదైన శైలిలో 38 ఏళ్లుగా నిరంతరం విధులు నిర్వహిస్తూ తన కంటు పేరు ప్రఖ్యాతలను సంపాదించుకున్న మండల కేంద్రం కొల్చారం కు చెందిన తిమ్మన్న గారి ఆంజనేయులు కు శనివారం పదవి విరమణ చేసిన సందర్భంగా స్నేహితులు శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ కండక్టర్ సంఘమేశ్వర్ మాట్లాడుతూ మెదక్, సంగారెడ్డి, నారాయణఖేడ్, నర్సాపూర్ ఆర్టీసీ డిపోలలో కండక్టర్ గా, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, డి. సూపరిండెంట్, సూపరింటెండెంట్ మరియు ఫైనాన్స్ అసిస్టెంట్ మేనేజర్ గా వివిధ పదోన్నతి పొంది ఉద్యోగ విరమణ చేస్తున్న స్నేహశీలి, ఆత్మీయులు అందరివాడు . తిమ్మన్నగారి ఆంజనేయులు కు హృదయపూర్వక ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఉద్యోగ రీత్యా అందరితో స్నేహపూర్వకంగా మెదలుకొని అందరి మన్ననలను పొందారన్నారు. ప్రతి ఒకరి జీవితంలో ఉద్యోగ విరమణ అనివార్యమని ప్రతి ఒక్కరూ వారి భవిష్యత్ జీవితంలో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగేందర్, రాజిరెడ్డి,సంజీవ్ రావు,చెన్నయ్య, వై కృష్ణ, భాస్కర్, నాగరాజు, యాదగిరి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

### పొగాకు వ్యతిరేక అవగాహన ర్యాలీ

### జిల్లా వైద్యాధికారి డాక్టర్.స్వరాజ్యలక్ష్మి



**నాగర్ కర్నూల్, మే 31ప్రజా జ్యోతి** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారము జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ (పాత కలెక్టరేట్) ప్రాంగణం ఆవరణలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యఆరోగ్య సిబ్బందిచే పొగాకు ఉత్పత్తులు వినియోగించనని,మరియు స్నేహితులు, కుటుంబ సభ్యులు,పరిచయస్తులందరికీ పొగాకు ఉత్పత్తులు వినియోగించకుండా అవగాహన కలిగిస్తానని,పొగాకు ఉత్పత్తుల వాడకం నుండి పర్యావరణ పరిరక్షణకు సహకరిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. పొగ తాగడం,పొగాకు ఉత్పత్తులైన గుట్కా, ఖైని, తంబాకు,జర్దా,సిగరెట్ తదితర ఉత్పత్తులను వినియోగించడం వలన శరీరంలో రక్తనాళాలు,ఊపిరి తిత్తులు, మెదడు,గుండె,జీర్ణ వ్యవస్థ తదితర అవయవాలపై దుష్ప్రభావం కలుగుతుందని,ముఖ్యంగా కౌమారదశలో స్నేహితులు,సహచరులు,పరిసరాల ప్రభావం వల్ల సరదాగా ప్రారంభమై,వ్యసనంగా మారుతుందని, విద్యార్థి దశలోనే పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన క్షేత్రస్థాయిలో కలిగించాలని,ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో కళాశాలలో,వైద్య,ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,కోట్పా యాక్ట్ 2003 ప్రకారం బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయరాదని 18 సంవత్సరాలవారు పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదు,పాఠశాలల పరిధిలో 100 మీటర్ల లోపు పొగాకు ఉత్పత్తిలో అమ్మడం నిషేధమని,పొగాకు వినియోగించడం మానాలనుకునేవారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో సైకియాట్రిస్ట్ వైద్యుల సేవలను వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్,జిల్లాటీకాల అధికారి డాక్టర్ కే.రవి కుమార్ నాయక్,వైద్యాధికారి డాక్టర్ వాణి,ఎన్సిడి సిబ్బంది కటకం విజయ్ కుమార్, మల్లేష్,డాక్టర్ చింతపట్ల నీరజ్కుమార్,పర్యవేక్షణ సిబ్బంది ఆర్ శ్రీనివాసులు,రాజేష్,వై. శ్రీనివాసులు, ఫసియుద్దీన్,జ్యోతి,సురేష కుమార్ ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తా

### నూతనంగా తాసిల్దార్ బాధ్యతలు స్వీకరించిన రవీందర్





**మోమిన్ పేట్ మే 31 ప్రజా జ్యోతి** భూభారతి ద్వారా రైతుల సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తానని నూతన తాసిల్దార్ రవీందర్ పిలుపునిచ్చారు శనివారం మండల కార్యాలయంలో తాసిల్దార్ రవీందర్ బాధ్యతలను స్వీకరించారు ఆయన మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి కుల్కచర్ల మండలానికి బదిలీ కావటంతో ఆయన బాధ్యతలను నేను స్వీకరించాలని అన్నారు మనోజ్ చక్రవర్తి తాసిల్దార్ మోమిన్పేట్ మండలంలో అందరికీ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తూ కలిసి మెలిసి ఉండడం జరిగిందని అన్నారు

అదే మాదిరిగా నేను భూభారతి ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించడానికి కృషిచేసి మీ యొక్క పేరును పొందుతానని ఆయన కోరారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

### నిరుపేదల ఇండ్ల కల నెరవేరుతుంది:పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే31:** నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని రెనివట్ల నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలుపరుస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ రాబోవు కాలంలో మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు అనే నినాదం శాశ్వతంగా మారుతుందని అన్నారు. నిరుద్యోగ యువత కోసం రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా రాజు యువ వికాసం అనే ప్రత్యేక పథకం అమలు జరగబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, విజయ్, అశోక్ గౌడ్ గోవిందు,యాసిన్, తదితరులు పాల్గొన్నారు.

## షీటీమ్స్‌తో మహిళలకు బాలికలకు

# భద్రత కల్పించాలి




**విద్యసంస్థల వద్ద రద్దీ ప్రదేశాల్లో**

**షీటీమ్స్ తో నిరంతరం నిఘా ఉంచాలి.**

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 31:** మహిళలకు బాలికలకు విద్యార్థులకు వేధింపులకు గురైనట్లు అయితే వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712659365 లేదా డయల్ 100 కు పిర్యాదు చేయాలని వారిపైన చట్టపరమైన చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ డి. జానకి అన్నారు. జిల్లాలో మే నెలలో షీ టీమ్ సిబ్బంది మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది ఈ నెలలో వచ్చిన పిర్యాదులు 13 - వాటిలో కౌన్సిలింగ్:02

రెడ్ హ్యాండెడ్ 06

ఎఫ్ ఐ ఆర్05 చేయగా మిగిలిన వాళ్లకు

అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు14 చేయడం జరిగింది హాట్స్పాట్ లో లో:50 విజిట్ చేయడం జరిగింది. అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ మోడల్ స్కూళ్లలో రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్ పోక్సో షీ టీమ్స్ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై నిత్యం అవగాహన కల్పిస్తున్నారని అన్నారు.మహిళలు బాలికల రక్షణ తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు బాలబాలికలు విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది.తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు.ఎలాంటి వేధింపుల కైన గురయ్యే మహిళలు షీటీమ్ కు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు.ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712659365 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.

షీ టీమ్స్ సిబ్బంది ప్రతిరోజు పాటశాలను కళాశాలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు బాలికలకు షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాల బాల్య వివాహాలు పరిణామాల ఈవిటిజింగ్ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ తదితర అంశాలు సోషల్ మీడియా పరిణామాల సైబర్ క్రైమ్స్ డయల్ 100 ప్రాముఖ్యత సమాజ రుగ్మతల సమాజంలో జరుగుతున్న నేరాలు రక్షణ పొందాలి అనే అంశాల గురించి సెల్ఫ్ కాన్ఫిడెన్స్ సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చే దిశగా అధికారులకు కృషి చేయాలి




**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, మే 31(ప్రజా జ్యోతి):** పేద కుటుంబానికి స్వంత ఇంటి ఆకాంక్షను నెరవేర్చే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులతో జిల్లా కలెక్టర్ జూమ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులను అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించాలన్నారు. మొదటి విడతలో మంజూరు అయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందిన 45 రోజుల్లోపు గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని ఆయన తెలిపారు. ఇంటి నిర్మాణం 600 చదరపు గజాల లోపు ఉండాలనే విషయాన్ని లబ్ధిదారులకు సూచిస్తూ అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మిగిలిపోయిన మరమత్తు పనులను త్వరలో పూర్తి అయ్యేలా ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా జిల్లాలో గుర్తించిన 331 పాఠశాలల్లో మరమ్మతు పనులను పాఠశాల ల పునఃప్రారంభం కంటే ముందుగానే పూర్తి చేయాలని అధికార సూచించారు.

ప్రతి చెంచు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు: జిల్లా కలెక్టర్

జిల్లాలోని 583 చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ఇంటి స్థలం లేనప్పటికీ చెంచు కుటుంబాలకు ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు. సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, హౌసింగ్ పిడి కృష్ణయ్య, డిపిఓ జయసుధ, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**పిఎసిఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి**





**తొగుట మే31 (ప్రజా జ్యోతి)** మండలం గుడికందుల గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో పిఎసిఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు గుడికందుల గ్రామానికి చెందిన చిన్న రాము గారి శివమ్మకు 18,000 ,ఆకుల రచనకు 12,000 ,చిన్న రాము గారి చంద్రయ్యకు 18,000 రూపాయల చెక్కులను అందించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందని తెలియజేశారు ఆపదలో ఉన్నటువంటి వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. - కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లయ్య ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బైరా గాడ్ నాయకులు గురువారెడ్డి, భూపాల్ రెడ్డి, ఉప్పరి కమలాకర్, యెహను,రాకేష్, బద్రి తదితరులు పాల్గొన్నారు

## చాకరిమెట్లలో భక్తుల ప్రత్యేక పూజలు



**స్వామివారిని దర్శించుకున్న శివ్వంపేట మాజీ ఎంపీపీ హరికృష్ణ**

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 31** చిన్నగొట్టిముక్ల గ్రామ పంచాయతీ పరిధిలోని చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి నీ వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు,శనివారం స్వామివారికీ దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు, ప్రముఖులు,అర్చకులు ఆంజనేయస్వామి వారికీ అభిషేకం, అర్చన,మన్యాసుక్త పారాయణం,బిల్వ దళార్చన, ఆకుపూజా, పంచామృతాలతో అభిషేకాలు ఇతర ప్రత్యేక పూజలు చేపట్టారు.అలాగే వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో దంపతులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించి,వారి మొక్కులు తీర్చుకున్నారు.రామ మందిరంలో స్వామివారి దర్శించుకుని భక్తులు అభిషేకాలు నిర్వహించారు.స్వామివారిని దర్శించుకున్న శివ్వంపేట మాజీ ఎంపీపీ కల్లూరు హరి కృష్ణ,ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తన జన్మదినోత్సవాన్ని పురస్కరి ంచుకొని స్వయంభూగా చాకరిమెట్లలో వెలిసిన శ్రీ సహకార ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చామని చెప్పారు,ఈ కార్యక్రమంలో దేవ స్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, కార్యనిర్వాహణా అధికారి సారా శ్రీనివాస్,ఆలయ పూజారులు శాస్త్రుల దేవాదత్తు శర్మ, దేవిశ్రీ ప్రసాద్‌శర్మ, ప్రభురాజాశర్మ.మాజీ సర్పంచులు బాలమణి నరేందర్,చెన్నా నాయక్, నాయకులు హరిసింగ్, వీరాస్వామి, రాంచంధర్ గౌడ్ లతో పాటుగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు,

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి సరోజ.

**ప్రజాజ్యోతి మీ 31.(గద్వాల డివిజన్)** 2025–26 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ (ప్రైవేట్) స్కూల్స్ యందు ఎస్ .సి కులమునకు చెందిన విద్యార్థిని, విద్యార్థుల నుండి 1 వ తరగతి, 5వ తరగతి లో చేరుటకుగాను దరఖాస్తులు కోరుతున్న ట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సరోజ ఒక ప్రకటనలోతెలిపారు.

ఒకటవ తరగతికి దరఖాస్తు చేసుకునే విద్యార్థులు కుల ఆదాయము రెసిడెన్స్ ధ్రువ పత్రాలు పుట్టిన తేదీ(01.06.2019 నుండి (31.05.2020) మధ్యజన్మించినవారై ఉండాలి) సర్టిఫికెట్ ఆధార్ రేషన్ కార్డు మరియు 5 వ తరగతికి దరఖాస్తు చేసుకునే వారు 4వ తరగతి పాసైన బోనఫైడ్ ఒరిజినల్ సర్టిఫికెట్ కుల ఆదాయ స్థానిక ఆధార్ రేషన్ ధ్రువ పత్రాలపై గెజిటెడ్ అధికారిచే అట్టెస్ట్ చేసిసమర్పించవలెను. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల వారికి రూ.2:00 లక్షలు గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షలు ఉన్నవారు పైన తెలిపిన ధ్రువ పత్రాలను దఖాస్తు ఫారంకు జతచేసి మే 31 నుండి జూన్ 16వ తేదీ వరకు జోగులంబా గద్వాల జిల్లా కార్యాలయం నందు సమర్పించాలనికోరారు.ప్రతి కుటుంబం నుండి ఒక్కరికి మాత్రమే అర్హత కలదని అన్నారు. ఇతర వివరములకు మరియు దరఖాస్తు ఫారం కొరకు షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయంను సంప్రదించాలని షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సరోజ ప్రకటనలో తెలిపారు.

## సిర్గాపూర్ మండలంలో ఈజీఎస్ పనుల సామాజిక తనిఖీ: ఎంపీడీవో





**సిర్గాపూర్ మే 31(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఈజీఎస్ పనుల సామజిక తనిఖీ ప్రక్రియ ఆదివారం నుండి కొనసాగుతుందని ఎంపీడీవో మల్సూర్ నాయక్ తెలిపారు. శనివారం ఎంపీడీవో కార్యాలంలో ఎంపీవో, ఏపీవో, ఇంజనీర్ కన్సల్టెంట్ సోషల్ ఆడిట్ బృందం ఎస్ఆర్పి రాజు డిఆర్పిలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు. సామాజిక తనిఖీ ఆడిట్ పీరియడ్ తేదీ 1 ఏప్రిల్ 2024 నుండి 31 మార్చి 2025 వరకు జరిగిన ఈజీఎస్ పనులను ఆడిట్ బృందం షెడ్యూల్ వారీగా గ్రామాలల్లో తనిఖీ నిర్వహిస్తారని ఏపీఓ బస్వారాజ్ అన్నారు. వారితో పాటు టీఎ, యఫ్ఎ సిబ్బంది ఉన్నారు



# దళిత సమస్యల పరిష్కారం కోసమే పౌర హక్కుల దినోత్సవం..

### పౌరహక్కులపై అవగాహన అవసరం

### డిప్యూటీ తహసిల్దార్ వసంత

**మసాయిపేట్ (ప్రజా జ్యోతి) మే 31** మాసాయిపేట మండల పరిదిలోని పోతాన్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద శనివారం సివిల్ రైట్స్ డే (పౌర హక్కుల దినోత్సవం) కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ వద్ద మాసాయిపేట డిప్యూటీ తహసిల్దార్ పి వసంత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ,బిసి,ఇతర కులాల మధ్య తేడాలు బేధాలు రాకూడదన్నారు. చాయి, హోటల్లో, ఒకే గ్లాస్ విధానం ఉండకూడదన్నారు, గ్రామంలో ఉన్న అన్ని దేవాలయాల్లోకి దైవ దర్శనానికి వచ్చే, ఎస్సీ, ఎస్టీ, వారిని ఎవరు కూడా అడ్డుకోకూడదన్నారు, ఒకే గ్రామంలో నివసించే ప్రజలందరూ, ఒకే ఉమ్మడి ప్రాంత ప్రజలుగా కుల, మత బేధాలు లేకుండా, ఏ రకమైన తేడాలు లేకుండా ఉమ్మడిగా జీవించాలని సూచించారు. కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తామన్నారు,ధర్మం, స్వేచ్ఛ, అవకాశాలు అభ్యున్నతి అనేది కేవలం కొంతమందికి కొన్ని వర్గాల వారికే వర్తించకుండా సమాజంలోని నివసించే ప్రతి ఒక్కరికి సమాన హక్కులు అవకాశాలు కల్పించేలా పౌరహక్కులు ఉన్నాయని తెలిపారు. కులం పేరుతో దూషణకు గురైన దళితులు, గిరిజనులు ప్రభుత్వ కార్యాలయంలో తహశీల్దార్ కు, పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. విచారణ చేపట్టిన అనంతరం నిరూపణ అయిన తర్వాత కులం పేరుతో దూషించిన వారిపై చట్టపరమైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ధన్ సింగ్, పంచాయతీ కార్యదర్శి అశోక్, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ మెదక్ జిల్లా చైర్మన్ బాలసాయి హరిప్రసాద్, అదవి చైర్మన్ కారింగుల అంజిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్ర యాదగిరి, మాజీ వార్డు సభ్యులు ఎల్లం, శ్రీకాంత్, శేఖర్ రెడ్డి, శ్రీరాములు, కనకరాజు, సాయి, శేఖర్, అనిల్, చంద్రయ్య, మల్లయ్య, బిక్షపతి, అంజయ్య, పెంటయ్య, నరసయ్య పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అవగాహన కార్యక్రమం

**బషీరాబాద్ మే 31 ప్రజా జ్యోతి** వ్యవసాయ పరిశోధన స్థానం తాండూర్ వ్యవసాయ శాఖ ద్వారా శనివారం రోజు బషీరాబాద్ మండల కేంద్రంలో నవాంధ్గి రైతు వేదికలో వచ్చే వానాకాలం పంటల్లో రైతులు చేపట్టాల్సిన ముఖ్యమైన యాజమాన్య చర్యల పై అవగాహన కార్యక్రమాన్ని శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు డా. సుధారాణి , ప్రధాన శాస్త్రవేత్త అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. దీనిలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ మాధవ రెడ్డి సొసైటీ చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు.డా. కె. పరిమళ ప్రధాన శాస్త్రవేత్త వరిలో నూతన రకాలు వాటి లక్షణాలు మరియు వాటి ఎంపిక విత్తన లభ్యత వివరాలు యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు, వరిలో మేలైన సాగు యాజమాన్యం పై రైతులకు వివరించారు. శాస్త్రవేత్త డా. కె. శేఖర్



ఈ కార్యక్రమం లో భూ సారాన్ని పరిరక్షిండం అవసరమని దానిలో భాగంగా మట్టి పరీక్షలు చేసుకొని ఫలితాల ఆధారంగా మాత్రమే పోషక ఎరువులు వినియోగించాలని , రైతులు వరిలో నత్రజని ఎరువులను శాతం తగ్గించి వేయాలని తెలిపారు. వరి లో నేరుగా వెదజల్లే పద్ధతి ద్వారా సహజ వనరులైన నీటిని ఆదా చేసుకోవచ్చని దీని ద్వారా రైతులు సమయం, ఖర్చు ఆదా అవుతుందని వివరించారు. మండల వ్యవసాయ అధికారి అనిత రైతులు విత్తనాలు, కీటక నాశనులు దుకాణాల్లో కొన్నపుడు వ్యాపారుల వద్ద వాటికి సంబందించిన పూర్తి వివరాలతో కూడిన బిల్లులను, రశీదులు రైతు లు తీస్కొని భద్రపరుచు కోవాలని తెలిపారు . ఈ కార్యక్రమం లో నవాంధ్గి, మైల్వార్ గ్రామ రైతులు, ప్రతినిధులు మరియు వ్యవసాయ విస్తరణ అధికకారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యానికి 500 బోనస్ రైతుల బ్యాంకు ఖాతాలో

# వెంటనే జమ చేయాలి

**వరి ధాన్యం, తడిసిన వరి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలి,**

**జీలుగ జనము విత్తనాలను రైతులకు వెంటనే సరఫరా చేయాలి,**

**రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి,**

**వరి కొనుగోలు కేంద్రాలలోనిల్వ ఉన్న వడ్లను వెంటనే తరలించాలని కలెక్టర్ ను కలిసి మెమొరండం సమర్పించిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,**



**ధారూర్ మే 31(ప్రజా జ్యోతి)** మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పార్టీ నాయకులతో కలిసి వరి కొనుగోలు కేంద్రాలు మోమిన్ కలాన్ ,నాగారం,తరిగోపుల గ్రామాలను సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రైతులు పండించిన వరి ధాన్యాన్ని మద్దతు ధరకు వెంటనే కొనుగోలు పూర్తి చేసి మద్దతు ధరతో ఎలాంటి కోత విధించకుండా రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయాలనీ డిమాండ్ చేస్తూ అదేవిధంగా రైతులకు సరిపడా జీలుగ,జనుము విత్తనాలు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తు మోమిన్ కలాన్ గ్రామంలో ఇంకా 60 మంది రైతులకు సంబంధించిన వరి పంట పూర్తిగా వారి ఇంటిదగ్గర రోడ్ల పైన ఉండడం జరిగిందని కావున కొనుగోలు కేంద్రంలో లారీలు రావడం లేదు. డిమాండ్ కు తగ్గ లారీలను వెంటనే పంపించి త్వరితగతిన కొనుగోలు చేయాలని

అదేవిధంగా గత వారం రోజులు వర్షాల నుండి తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కోత లేకుండా తడిసిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేసి మద్దతు ధర ఇవ్వాలి. సీనియర్ నాయకులు నర్వోత్తమ్ రెడ్డి రెడ్డి మాట్లాడుతూ...నాగారం గ్రామంలో సన్నవడ్లు కొన్న రైతులకు ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం కలిగించకుండా నేరుగా రైతుల టాక్టర్లతో రైస్ మిల్లులకు పంపించడం కావున ఇట్టి రైతులకు ట్రాన్స్ పోర్ట్ అమౌంట్ పూర్తిగా చెల్లించాలి.నాగారం కొనుగోలు కేంద్రంలో దాదాపు 35 లారీల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది.హమాలీలకు లారీలు లోడ్ కు సంబంధించిన అమౌంట్ ఇవ్వడం లేదు కావున హమాలీలకు అట్టి అమౌంటును చెల్లించాలి.

తరిగోపుల వరి కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు ఒక్క వరి బస్తా కూడా రైతుల నుండి కొనుగోలు చేయలేదని

తరిగోపుల కొనుగోలు కేంద్రం ప్రారంభించి వారం రోజులు అవుతున్న ఒక బస్తా వరి కొనుగోలు చేయకపోవడం రైతులకు ఇబ్బంది కలిగించడం చాలా దురదృష్టకరం.

ఇప్పటికే దాదాపు సగం మంది రైతులు ప్రైవేట్ మార్కెట్లో అమ్ముకుని నష్టపోవడం జరిగింది.ఇంకా మిగిలిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లించాలి.అదేవిధంగా మండలంలోని ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద లారీలు సమయానికి రాకపోవడం వల్ల ధాన్యం తరలింపు ఇబ్బందిగా ఉంది.సరిపడా లారీలు వెంటనే పంపించి కొనుగోలు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ సంతోష్ కుమార్,నరోత్తమ రెడ్డి రాములు.కృష్ణారెడ్డి మండల ఎస్టీ సేల్ అధ్యక్షుడు దేవేందర్ రాజగుప్త.శ్రీకాంత్.జైపాల్ రెడ్డి.పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం

**బిజెపి నాయకుడు జొన్నాడ యాదయ్య ముదిరాజ్**



**మొయినాబాద్ మున్సిపాలిటీ మే 31 ( ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని చిలుకూరు లో సక్సెస్ షోటోకాన్ కరాటే అకాడమీ లక్ష్య సాధన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ ఇవ్వడం జరిగింది. కరాటే జీవిత నైపుణ్యాలను పెంపొందించే శక్తివంతమైన సాధనం ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం కరాటే సాధన వల్ల శరీర బలం మనస్థైర్యం క్రమశిక్షణ ఆత్మవిశ్వాసాన్ని అభివృద్ధి చెందుతుంది కరాటే వల్ల ధైర్యం, ఆత్మ నియంత్రణ, ఆత్మ రక్షణ నైపుణ్యాలు మెరుగవుతాయి అని గ్రాండ్ మాస్టర్ అనిల్ కుమార్ విద్యార్థులకు వివరించారు. కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులకు గ్రాండ్ మాస్టర్ అనిల్ కుమార్ బిజెపి జొన్నాడ యాదయ్య ముదిరాజ్, పాత్రికేయుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి,ఉరడి రాజు ముదిరాజ్, కరాటే బెల్టులు మరియు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో దీక్షిత్, విష్ణువర్ధన్, ఆదిత్య మాస్టర్స్ ల విద్యార్థులు పాల్గొని బెల్టులు సర్టిఫికెట్లు పొందారు

## బషీరాబాద్ నూతన తహశీల్దారుగా షాహిదా బేగం



**బషీరాబాద్ మే 31 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం నూతన తహశీల్దార్ గా షాహిదా బేగం శనివారం రోజు పదవి బాధ్యతలు స్వీకరించారు.జోగులాంబ గజ్వాల్ నుండి ఇక్కడికి బదిలీ అయ్యారు ఇక్కడ విధులు నిర్వహించి నటువంటి వై వెంకటేష్ సంగారెడ్డి జిల్లాకు బదిలీ కావడం జరిగింది ఈ సందర్భంలో కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్ కి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా తహసిల్దార్ షాహిదాబెగం మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## ఘనంగా బషీరాబాద్ ఎంపీడీఓ శెట్టి రవికుమార్

# పదవి విరమణ సన్మాన మహోత్సవం

**బషీరాబాద్ మే 31 ప్రజా జ్యోతి** వివిధ శాఖల వీధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగి పదవి విరమణ తప్పదని ఎంపీడీవో శెట్టి రవికుమార్ అన్నారు శనివారంతో ఆయన ఉద్యోగ పదవీ విరమణ చేశారు ఉద్యోగులకు ఎన్ని రోజులు పనిచేసిన ఉద్యోగ పదవీ విరమణ తప్పదని తెలిపారు.వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలో ఎంపీడీవో గా బాధ్యత నిర్వహించిన శెట్టి రవికుమార్ శనివారం రోజు పదవి విరమణ సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. బషీరాబాద్, యాలాల్ ,పెద్దేముల్ ,తాండూర్, మండలాల లో పనిచేసి వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే బషీరాబాద్ ఎంపీడీవో గ బాధ్యత నిర్వహించినరు శనివారం రోజు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు నాయకులు కలిసి పదవి విరమణ పొందుతున్న శెట్టి రవికుమార్ దంపతులకు ఘన సన్మానం చేసినారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పీడీ శ్రీనివాస్. ఆర్బిఎల్ శ్రీనివాస్ రెడ్డి.తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బల్ రెడ్డి. సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి. బషీరాబాద్



ఏఎంసి చైర్మన్ మాధవ్ రెడ్డి. సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్. రతన్ సింగ్. విశ్వ ప్రసాద్. విజయ్ కుమార్.శంకర్ రెడ్డి. శ్రవణ్. సీనియర్ అసిస్టెంట్ షేరాన్ వివిధ మండలాల అధికారులు నాయకులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యేనే తన లక్ష్యం అంటున్నా హరికృష్ణ

## ఉత్తమ సర్పంచ్‌గా రాష్ట్రపతితో నిర్మల్ పురస్కార్ అవార్డు

## శివ్వంపేట ఎంపీపీగా రెండుసార్లు ప్రజలకు సేవలు అందించారు







**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 31:** శివ్వంపేట తెలంగాణ రాష్ట్రంలోనే చతురత కలిగిన రాజకీయ నాయకుడిగా కల్లూరి హరికృష్ణ పేరు గడించారు. శివ్వంపేట మండల పరిధిలోని ఎదుల్లాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి ముత్యాలు,రాణేమ్మ దంపతులకు ద్వితీయ సంతానంగా కల్లూరి హరికృష్ణ 1979 జూన్ 1న నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానలో జన్మించారు.ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం శ్రీ బాలాజీ కాన్వెంట్ స్కూల్ శివ్వంపేట మండల కేంద్రంలో 1982 నుంచి 85 వరకు ఒకటవ తరగతి నుంచి మూడవ తరగతి వరకు చదువుకున్నారు.1986 నుంచి 1993 వరకు తూప్రాన్ చిల్డ్రన్ స్కూల్ 4వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకున్నారు.1994 నుంచి 1996 వరకు హైదరాబాద్ నగరం ఎస్సార్ నగర్ లోని త్రివేణి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు.1997 నుంచి 1999 వరకు ఎస్సార్ నగర్ లోని విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ లో డిగ్రీ పూర్తి చేశారు. ఇదే సమయంలో తన రాజకీయ గురువు మదన్ రెడ్డి,1999 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా నర్సాపూర్ నుంచి పోటీ చేశారు,ఆ సమయంలో మదన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అదే ఎన్నికల్లో హరికృష్ణ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి అయిన మదన్ రెడ్డికి మద్దతుగా గ్రామాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అప్పటినుంచి 2003 సంవత్సరం వరకు మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా హరికృష్ణ పని చేశారు. 2006 సంవత్సరంలో హరికృష్ణ తెలుగుదేశం పార్టీ నుంచి ఎదుల్లాపూర్ సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందారు. సర్పంచ్ గా ఎన్నికైన హరికృష్ణ తన రాజకీయ ఎదుగుదలకు ఇదే సరైన సమయం గా భావించి రాజకీయ వ్యూహంతో ముందుకు సాగారు.అప్పటి సర్పంచ్ ల అందరి చేత మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా హరికృష్ణ ఎన్నుకోబడ్డారు.ఇదే సమయంలో జిల్లాలో కూడా తనదైన ముద్ర వేయడానికి హరికృష్ణ తనకు తానుగా గుర్తింపు తెచ్చుకోవడానికి జిల్లా సర్పంచుల ఫోరం కోశాధికారిగా ఎన్నికై పనిచేశారు.ఇదే సమయంలో తెలుగుదేశం పార్టీలో మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా రెండు పర్యాయాలు, జిల్లా కార్యదర్శిగా ఒక పర్యాయం కొనసాగారు.అయితే రాజకీయంగా రాణించాలంటే,చిత్తశుద్ధితో ప్రజాసేవ చేయాలంటే,రాజకీయంగా కేవలం సర్పంచ్ పదవీ సరిపోదని గ్రహించి, ఒకపక్క రాష్ట్రంలో కే.చంద్రశేఖర రావు నేతృత్వంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ మలీ దశ ఉద్యమం ఎగసిపడుతూ ఉద్రూతలు ఊగుతుంది. ఇదే సమయంలో హరికృష్ణ తెలంగాణ ఉద్యమం పైపు ఆకర్షితులై 2010 హత్నూర మండలం దౌల్తాబాద్ లో చౌరస్తాలో ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ వచ్చిన కేసీఆర్ సమక్షంలో హరికృష్ణ తన వెంట వచ్చిన 12 మంది తెలుగుదేశం సర్పంచులు, ఇద్దరు ఎంపిటిసిలతో టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.2010 సంవత్సరంలో హరికృష్ణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు.ఆయన టిఆర్ఎస్ లో చేరిన తర్వాత శివ్వంపేట మండలంలో క్షేత్రస్థాయి నుంచి తన అనుచర గణాలతో కలిసి గ్రామాలలో మహిళలను, రైతులను,యువజన సంఘాలను తెలంగాణ ఉద్యమ వైపు ఆకర్షితులను చేసి మండలంలో తెలంగాణ రాష్ట్ర సమితి బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దడంలో తనదైన పాత్ర పోషించారు.ఒకపక్క సర్పంచ్ గా పని చేస్తూనే,సొంత గ్రామం పై ఉన్న మక్కువతో ఎదుల్లాపూర్ గ్రామాన్ని కేవలం రెండు నెలల సమయంలో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు,ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు,ప్రధాన కోడళ్ళల్లో చెత్త రింగులను ఏర్పాటు చేయించారు.ఎక్కడ కూడా మురికి కుపాలు,చెత్తాచెదారాలు,పెంట కుప్పలు లేకుండా ఎదుల్లాపూర్ ను ఒక అధునాతన గ్రామంగా 100 శాతం సంపూర్ణ పారిశుధ్యంగా తన గ్రామాన్ని సుందరీకరించారు.హరికృష్ణ సేవలను గుర్తించిన కేంద్ర బృందం గ్రామంలో పర్యటించి ఉత్తమ గ్రామంగా ఎదుల్లాపూర్ ను ఎంపిక చేశారు,2008 సంవత్సరంలో అప్పటి భారత రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ చేతుల మీదుగా హరికృష్ణ నిర్మల్ గ్రామ పురస్కారం అవార్డు అందుకున్నారు.అదేవిధంగా 2009లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా శుభమా అవార్డు అందుకున్నారు.ఇదే సంవత్సరంలో అప్పటి మెదక్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ అవార్డును సైతం హరికృష్ణ సొంతం చేసుకున్నారు.2011 నుంచి ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 2014 వరకు పనిచేశారు.ఇదే సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో హరికృష్ణ మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామం నుంచి టిఆర్ఎస్ ఎంపిటిసి అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు.అయితే ఎన్నికల్లో హరికృష్ణ వ్యతిరేకంగా రాజకీయ శక్తుల ఏకీకరణ జరిగి ఆయనను రాజకీయంగా ఎదగకుండా చేసేందుకు కుయుక్తులు పన్ని,ఎన్నికల ఓడించేందుకు నియోజకవర్గంలోని తిమ్మాపూర్,చిన్నగొట్టిముక్ల గ్రామాలలో విషప్రచారం గావించిన మూడు గ్రామాల ప్రజలందరూ హరికృష్ణ వైపు నిలబడి హరికృష్ణ బంపర్ మెజార్టీతో ఎంపీటీసీగా గెలిపించారు.ఈ దెబ్బతో హరికృష్ణ ద్విముఖ వ్యూహం ముందు ప్రత్యర్థులందరూ చీత్తు అయిపోయారు. ఇదే సమయంలో హరికృష్ణ అంకుటీత దీక్ష,రాజకీయ సంకల్పంతో ఎంపీపీ కావాలనే దృఢ నిర్చయానికి వచ్చి టిఆర్ఎస్ తరఫున గెలుపొందిన ఎంపిటిసిలందరూ,ఒక్కరు మినహా మిగతా ఎంపీటీసీ లు అందరూ హరికృష్ణ వైపు అనుకూలంగా నిలబడి టిఆర్ఎస్ పార్టీలోనే గట్టి పోటీ ఎదురైనప్పటికీ, టీఆర్ఎస్ హైకమాండ్ పార్సిల్ ఉత్తర్వులను కూడా హరికృష్ణ దిక్కరించి, 8 మంది ఎంపిటిసిల మద్దతుతో తొలిసారిగా ఎంపీపీగా ఎన్నికయ్యారు. అయితే హరికృష్ణ ఎంపీపీగా ఎన్నికైనప్పటి నుంచి నిర్విరామంగా, జిల్లాస్థాయి అధికారులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ,మరొపక్కా రాజకీయ ప్రత్యర్థులతో నెగ్గుకు వస్తూ,మండలంలో అనేక రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ,శివ్వంపేట మండలాన్ని జిల్లాలోనే ఉత్తమ మండలంగా తీర్చిదిద్దారు.ఇదే సమయంలో మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు,అన్ని గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,ఎంపీడీవో,తాసిల్దార్,ఇలా అందరినీ ఇప్పటికప్పుడు సమన్వయం చేస్తూ,మండలంలో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు,ఇంకుడు గుంతలు నిర్మింపజేశారు.గ్రామాలలో ఉన్న ఇనుప స్తంభాలాను తొలగించి,సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయించారు.పాంబండలో దారికి అడ్డంగా ఉన్న బండను బ్లాస్ట్ చేయించి గ్రామానికి దారిని నిర్మించారు. కొన్ని గ్రామాలకు అంతర్గత సీసీ,బీటీ రోడ్లు,అలాగే లింకు మెటల్ రోడ్లు సైతం అభివృద్ధి చేశారు.మరోపక్క రాజకీయంగా అప్పటి మంత్రి హరీష్ రావు ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటూ,హుజురాబాద్,కొడంగల్, నారాయణఖేడ్,మునుగోడు,స్టేషన్ ఘన్ పూర్ అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో,అలాగే జిహెచ్ఎంసి,సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జిగా పనిచేస్తూ,త్రిముఖ రాజకీయ వ్యూహంతో టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం రేయింబవండ్లు కష్టపడి వారిని గెలిపించడంలో కీలకంగా పనిచేశారు.2019 మార్చిలో జరిగిన ఎన్నికల్లో మండల కేంద్రమైన శివ్వంపేట నుంచి ఎంపీటీసీగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొంది రెండవ పర్యాయం ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సమయంలో మండలాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చిదిది, రాష్ట్రంలోనే ఉత్తమ ఎంపీపీగా,మంత్రి హరీష్ రావు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి సభ్యుడిగా జిల్లా పరిషత్ లో సైతం పని చేశారు.2021 సంవత్సరంలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అయితే టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సోదరుడైన హవేలీ ఘన్ పూర్ ఎంపీపీ నారాయణరెడ్డి పేరును సూచిస్తూ,సీల్డ్ కవర్ లో ఉత్తర్వులు పంపింది.ఇక్కడ కూడా హరికృష్ణ తన రాజకీయ చతురత ప్రదర్శించారు,జిల్లాలో ఉన్న ఎంపీపీలందరూ హరికృష్ణ నే,మా నాయకుడని,జిల్లా లోని ఎంపీపీ లందరూ ముక్తకంఠంతో ఎంపీపీల ఫోరం మెదక్ జిల్లా అధ్యక్షునిగా హరికృష్ణను ఎన్నుకున్నారు.2023 సంవత్సరం ఫిబ్రవరి మాసంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో,ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షణలో జరిగిన జాతీయ సదస్సుకు తెలంగాణ రాష్ట్రం నుంచి హాజరై ఇక్కడి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను జాతీయ సదస్సులో సవివరంగా వివరణలు ఇస్తూ,పలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మన్ననలు పొందారు.2023 డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా హరికృష్ణ పోటీ చేసేందుకు,టికెట్ కోసం విశ్వ ప్రయత్నం చేశారు.కొన్ని కారణాలవల్ల హరికృష్ణకు పార్టీ టికెట్ రాకున్నా,ఆ ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం హరికృష్ణ చిత్తశుద్ధితో పనిచేసీ తన ప్రతిభను కనబరిచారు.అయితే భవిష్యత్తులో తాను ఎమ్మెల్యేను అవుతానని అందుకు ప్రాణాళీక రచించుకొని హరికృష్ణ ముందుకు సాగుతున్నారు.నియోజకవర్గ పునర్విభజనలో తూప్రాన్ గనుక నియోజవర్గ కేంద్రంగా ఏర్పడితే తూప్రాన్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు హరికృష్ణ ఇప్పటికే పావులు కదుపుతున్నారు.అందులో భాగంగానే ఆయన శివ్వంపేట,వెల్దుర్తి,మాసాయిపేట, చేగుంట,తూప్రాన్,మనోహరాబాద్ మండలాల్లో ఇప్పటినుంచే విస్తృతంగా పర్యటిస్తూ,అక్కడ ఏ కార్యక్రమం జరిగిన అందులో భాగస్వామి అవుతున్నారు. ఆయా మండలాల రాజకీయ నాయకులు,కార్యకర్తలతో మమేకం అవుతూ అందర్నీ కలుపుకొని ముందుకు సాగిపోతున్నారు.




## శ్రీ గురు పీఠంలో విగ్రహ ప్రతిష్టాపనకు ప్రముఖులకు ఆహ్వాన పత్రిక అందజేత

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 31:** శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో నిర్మితమైన దేవాలయాల్లో శ్రీ దత్తాత్రేయ స్వామి,శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహాల ప్రతిష్టాపన జూన్ 5వ తారీఖున ఉన్నందున,ఆ అద్భుత కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు,ఐఏఎస్ నరసింహారావు,శ్రీ చాకరి మెట్ల ఆలయ ఫౌండర్ చైర్మన్ శ్రీ ఆంజనేయ శర్మ లకు ఆహ్వాన పత్రికలు అందజేశామని గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ శ్రీ జన్నారం శివకుమార్ గౌడ్ తెలిపారు, వారు మాట్లాడుతూ,, జూన్ 5వ తారీఖున జరిగే ప్రతిష్టాపన కార్యక్రమానికి ప్రజలందరూ భారీ ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు,ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులు జిన్నారం శ్రీనివాస్ గౌడ్,రాజ్యం బిక్షపతి,తదితరులు ఉన్నారు



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. జూన్ 2 జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సంయుక్తంగా పనిచేయాల్సిందిగా సూచించారు.

తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున ఉదయం -10.00 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణలో భాగంగా.. కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, , వివిధ శాఖల తరపున శ క ట లు ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయాలని, ప్రముఖులకు, పుర ప్రముఖులకు, అతిథులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని, ప్రోటోకాల్ (నిర్వహణ నియమాలు)ను అనుసరిస్తూ ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని, జిల్లా ప్రగతిపై రూపొందించే సందేశం కాపీలను సీపీఓ, డీపీఆర్ఓ సంయుక్తంగా కలిసి



తయారు చేయాలని పేర్కొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా జరిగే విధంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా సంబంధిత శాఖల అధికారులు తగు ఏర్పాట్లను ముందస్తు జాగ్రత్తలతో నిర్వహించాలని స్పష్టం చేశారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జూన్-02 ఉదయం-09.30 పతాక ఆవిష్కరణ గావించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు.

అగ్నిమాపక ఇంజన్ లను సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని, సూచించారు.

పోలీసు బందోబస్తు, గౌరవ వందనం, పోలీసు బ్యాండ్ వంటి ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

అదే విధంగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, అందులో భాగంగా రాజీవ్ యువ వికాసం పథకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, బ్యాంకు లింకేజ్ కింద అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. వాటికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా, మండల స్థాయిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యుద్దీపాలతో అలంకరించాలని తెలిపారు.

## క్షౌరవృత్తిపై నాయిబ్రాహ్మణులకు వృత్తిహక్కు చట్టం తేవాలి

### సిద్దిపేటజిల్లా నాయిబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్

### ఇతర మతస్తులు చేసిన తుపాకుల దాందాను మా సెలూన్ల నిర్వాహకులకు చెడ్డపేరును ఆపాదిస్తే అంగీకరించం

### ఇతర మతస్తుల సెలూన్ షాపులతో జాగ్రత్త : వారు దాయాది దేశాలైన రోహింగ్యాలై ఉండొచ్చు



హైదరాబాద్, మే31 (ప్రజా జ్యోతి): హైదరాబాదులో ఇతర మతస్తులు సెలూన్ షాపులు పెట్టి మా కులస్తుల పొట్టలు కొట్టడమే కాకుండా సంఘ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపి విద్రోహ చర్యలకు పాల్పడటానికి తుపాకుల వ్యాపారాలు చేస్తూ దొరికిన వార్త నిన్నటి అన్ని పత్రికలలో వచ్చిందని విదితమే. అయితే ఈ విషయమై సిద్దిపేటజిల్లా నాయిబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్ స్పందిస్తూ అటూ ప్రభుత్వాన్ని, సమాజాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ఇతర మతస్తుల సెలూన్ షాపులతో తస్మాత్ జాగ్రత్త అని వారి సెలూన్ షాపులకు ఎవరు ప్రోత్సహించొద్దని ముఖ్యంగా హిందువులు ఎవరు వెళ్ళవద్దు వారు సెలూన్ షాపుల ఏర్పాటులో ఉగ్రవాద ముసుగు తొడుక్కొని ఉండని అసాంఘిక కార్యక్రమాలకు ఉగ్రవాద కార్యకలాపాలకు అడ్డాగా ఏర్పాటు చేస్తున్నారు. భారత దేశంలోని ప్రతి రాష్ట్రంలో ఇతర మతస్తులు విపరీతంగా సెలూన్ షాపులు ఆకర్షణీయంగా పెడుతున్నారంటే అడ్డదారుల్లో వారికి నిధులు అందుతున్నాయి. ఇలా ఇతర రాష్ట్రాల పేరు చెప్పుకుని వచ్చే వారు దాయాది దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుండి అక్రమంగా సరిహద్దులు దాటి వచ్చిన రోహింగ్యాలై ఉండొచ్చు కావున వారి షాపులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిఘా పెట్టాలి,

నిఘా పెంచాలి. క్షౌర సాంప్రదాయం అనేది సమాజానికి నిత్యావసరం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సెలూనుకు వెళ్ళవలసినదే. ఇదే ఉగ్రవాదులకు ఆయుధం అవుతుంది. ఉగ్రవాదానికి అడ్డాగా నిలుస్తుంది. కాబట్టి ఉగ్రవాద సెలూన్లను తరిమికొట్టవలసినదే ఇలాంటి వారి షాపుల వలన తరతరాలుగా సాంప్రదాయ క్షౌరవృత్తిదారులు అయిన నాయిబ్రాహ్మణుల క్షౌరవృత్తి అంతరించిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని యాదనరేందర్ వాపోయారు. నాయిబ్రాహ్మణ సోదరులకు సోదరులకు కూడా అందరికీ హెచ్చరిక ఉత్తరప్రదేశ్, బీహార్, చత్తీస్‌ఘడ్, అస్సాం, రాజస్థాన్, మొదలగు రాష్ట్రాల నుంచి వచ్చి వారు మంగలి పని చేస్తామనే వ్యక్తులను షాపులో పనికి పెట్టుకోకూడదని ఆ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్వాల్ యాదనరేంద్ తెలిపారు. ఎందుకంటే వాళ్లు మీకు తెలియకుండా పర్సనల్గా గంజాయి తుపాకులు ఉగ్రవాద ద్రోహులకు అమ్ముతుంటారు. వారి కార్యకలాపాలు ఎప్పటినుంచి సాగుతున్నాయో కానీ నిన్న లోకానికి తెలిసింది కాబట్టి నాయిబ్రాహ్మణ కులస్థులందరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇలాంటి పరిణామాలను చూసైనా కళ్ళు తెరుచుకుని క్షౌరవృత్తిపై పూర్తిగా నాయిబ్రాహ్మణులకు మాత్రమే సర్వహక్కులు ఉండేవిధంగా వృత్తిహక్కు జీవో విడుదల చేయాలని యాదనరేందర్ డిమాండ్ చేసారు.

అదీ కాక ఇతర రాష్ట్రాల వారు ఇతర కులాల వారు చేసిన ఇలాంటి పనివల్ల మొత్తం సెలూన్ల నిర్వాహాలకు చెడ్డపేరును ఆపాదిస్తే అంగీకరించమని వెంటనే సెలూన్ల ముసుగులో అనే అపవాదును వెంటనే తొలగించాలని వారు అన్నారు. ఒకవేళ సాంప్రదాయమైన మా వృత్తికి పేటెంట్ హక్కు కల్పించకపోతే ఇదే అంశంపై రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న నాయిబ్రాహ్మణులం సంఘాలకు అతీతంగా సెలూన్లు బంద్ పెట్టి ఆందోళనలు చేయాల్సి వస్తుందని యాదనరేందర్ హెచ్చరించారు.

### యువత పొగాకు, గుట్కాలకు

## బానిసలవ్వద్దు


### నర్సాపూర్ ఎక్సైజ్ ఎస్సై రాఘవేందర్ రావు

### నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రి వైద్యులు నవీన్



నర్సాపూర్, మే31(ప్రజాజ్యోతి): యువత పొగాకు గుట్కా పాన్ మసాలా వంటి వాటికి బానిసలవ్వదని నర్సాపూర్ ఎక్సైజ్ ఎస్సై రాఘవేందర్ రావు, నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నవీన్ అన్నారు. శనివారం నర్సాపూర్ కోర్టులో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ యువతరం మాదకద్రవ్యాలకు బానిసలై ప్రాణాంతక వ్యాధులకు గురి కావద్దని, చెడు వ్యసనాలకు పాల్పడి యువతీ, యువకులు తమ బంగారు భవిష్యత్తును చిన్న బిన్నం చేసుకోవద్దన్నారు. పొగాకు, గుట్కా, పాన్ మసాలా వంటి నిషేధిత పూరిత మాదకద్రవ్యాలను అక్రమంగా ఎవరైనా విక్రయిస్తే వారు చట్టరీత్యా కఠిన చర్యలకు లోనవుతారని హెచ్చరించారు. నిషేధిత మత్తు పదార్థాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై నిర్మూలించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ న్యాయవాది స్వరూప రాణి, సీనియర్ న్యాయవాది శ్రీనివాస్, రవి నాయక్, ఇంద్ర క్రాంతి పథకం నర్సాపూర్ ఏపీఎం గౌరీ శంకర్, సంగమేశ్వర్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ అంజిరెడ్డి, నర్సాపూర్ జూనియర్ సివిల్ కోర్టు సూపరింటెంట్ రమేష్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ టైపింగ్ కం అసిస్టెంట్ అంజయ్య, లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేసన్ థేమ్స్‌ను ప్రశంసించిన జెరార్డ్ బట్లర్



హైదరాబాద్, మే 31 (ప్రజా జ్యోతి): యూనివర్సల్ పిక్చర్స్(వార్నర్ బ్రదర్స్) డిస్కవరీ ద్వారా డిస్ట్రిబ్యూట్ చేసిన డ్రీమ్‌వర్క్స్ అనిమేషన్‌లు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న సినిమా 'హౌ టు ట్రైన్ యువర్ డ్రాగన్' ను లైవ్-యాక్షన్ ఎపిక్‌గా తిరిగి ప్రెజెంట్ చేయనున్నట్లు ప్రకటించాయి. ఇది 2025 జూన్ 13న థియేటర్లలో విడుదల కానుంది. మూడు సార్లు అకాడమీ అవార్డ్ నామినీ, గోల్డెన్ గ్లోబ్ విజేత డీన్ డెబ్లాయిస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో, బెర్క్ అనే ఊరులోని మాయాజాలాన్ని కొత్తగా పరిచయం చేయనున్నారు. ఈ కథలో కేంద్ర పాత్ర హికప్‌గా మేసన్ థేమ్స్ కనిపించనున్నాడు. చాతుర్యం, ధైర్యంతో కూడిన పాత్ర ఇది. బాఫ్టా నామినీ నికో పార్కర్, ధైర్యవంతమైన ఆస్ట్రిడ్‌గా నటించనున్నారు. హికప్ తండ్రిగా, బెర్క్ నాయకుడిగా, స్టోయిక్ ది వాస్ట్ పాత్రలో జెరార్డ్ బట్లర్ మళ్లీ తెరపై దర్శించనున్నాడు. అలాగే నిక్ ఫ్రాస్ట్, జూలియన్ డెనిసన్, గాబ్రియల్ హోవెల్, బ్రోన్విన్ జేమ్స్, హ్యారీ ట్రెవాల్డ్విన్, రూత్ కోడ్, పీటర్ సేరఫినోవిచ్, ముర్రే మాకార్థర్ తదితరులు కూడా నటిస్తున్నారు.

## విత్తనపత్తి రైతులపై జరుగుతున్న దోపిడీని అరికట్టాలి..



మొదటి పేజీ తరువాయి...

ఫెయిల్ అయిన విత్తనాలను రీ శాంపిల్ పెట్టాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. తమకు న్యాయం చేయాలంటూ రైతులు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి మోకాల నిరసన చేపట్టగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పలు డిమాండ్లతో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించి జిల్లాలో జరుగుతున్న మోసాలపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని అడిషనల్ కలెక్టర్ ను కోరారు. జిల్లాలో అత్యధికంగా సాగు చేస్తున్న సీడ్ పత్తి రైతులు సీడ్ కంపెనీలు మరియు ఆర్గనైజర్ల ద్వారాఅనేకరకాలుగామోసపోతున్నారని, విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లుపెంచకుండారైతులనునిండాముంచుతున్నారని, ఆర్గనైజర్ల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కంపెనీలు ఇచ్చే వాస్తవ ప్రయోజనాలను రైతులకు అందించకుండా మధ్యవర్తులుగా ఉన్న ఆర్గనైజర్లు దోపిడీ చేయడమే కాక, రైతులకు అడ్వాన్సు పరంగా ఇచ్చే పెట్టుబడిని బాకీల ప్రకారం లెక్క కట్టి వడ్డీలు వసూలు చేయడంతో పాటు రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటున్నారని తెలిపారు. విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచడంలో, కంపెనీ మరియు ఆర్గనైజర్ల ద్వారా జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. సకాలంలో రైతులకు మార్కెట్ రేట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనాఇంకాన్యాయంజరకకపోతే త్వరలో న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న ఆర్గనైజర్ల దోపిడీని అరికట్టే విధంగా కలెక్టర్ చొరవ తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరగా దానికి సానుకూలంగా స్పందించి, సమావేశం ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి, వెంకట్రాములు, జమ్మన్న, గద్వాల,గట్టు,ధరూర్, మల్దకల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బలరాం నాయుడు, నెట్టెంపాడు గోవిందు, విష్ణు, అలంపూర్ నియోజకవర్గ కన్వీనర్ నాగేష్ యాదవ్,వీరేష్, వీరితో పాటు ఆయా మండలాల ఉపాధ్యక్షులు నజుముల్లా,ప్రేమ్ రాజ్, దయాకర్,ఆంజనేయులు మునెప్ప, తదితరులు పాల్గొన్నారు.